


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 01 | కర్నూలు | శుక్రవారం ఫిబ్రవరి 06 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

**రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్**
**ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది**
**9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం**
**ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు**
**దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు**
**మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం**
**కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు**
**రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ**
**విపక్షాల నిరసనల...నినాదాలు..చివరకు వాకౌట్**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(శ్రీచక్ర) వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.




## సిట్ రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది: పవన్

అమరావతి, ఫిబ్రవరి5 (శ్రీచక్ర) తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. ఔఆఆః నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.ఐదేళ్లు తామే అధికా రంలో ఉంటామని.. రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్‌ప్రశ్నించారు.భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు.దుర్గమ్మఆలయంలోచోరీజరిగితే. .ఇవిపోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు.నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపో వటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




అమరావతి:(శ్రీచక్ర) మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోరును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరిం చింది.రాజకీయ కక్షసాధింపు లో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని రాంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయ ల్ కోర్టు( తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

**వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి**
**శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు**
**తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది**
**కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు**
**కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్**
**అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం**
**దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం**
**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**



అమరావతి,ఫిబ్రవరి 5(శ్రీచక్ర) తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నా రంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమ తస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం..

**రాజ్యసభలో హోరాహోరీ..**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5(శ్రీచక్ర) ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రి జేపీ నడ్డా మధ్య పార్లమెంటరీ విధానంపై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేయాల్సిన ప్రసంగం ఆగిపోయిన సంగతి తెలిసిందే. గురువారం రాజ్యసభలో కూడా అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. పార్లమెంటులో జాతీయ ప్రయోజన అంశాల గురించి మాట్లాడటంపై ఆంక్షలు విధిస్తున్నారని ఖర్గే ఆరోపించడంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు'పార్లమెంట్ అంటే లోక్ సభ, రాజ్యసభ రెండూ ఉంటాయి. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు దేశ ప్రయోజనాల గురించి మాట్లాడాలనుకున్నారు. కానీ అలా చేయడానికి ప్రభుత్వం అనుమతించలేదు. మీరు సభను ఇలా ఎలా నడపగలరు' అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'లోక్‌సభ కార్యకలాపాలను రాజ్యసభలో చర్చించలేము. నా గౌరవనీయ సహోద్యోగి ఈ విషయాన్ని తెలుసుకోవాలి' అని సమాధానం ఇచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేనిపైనా చర్చ నిర్వహించడానికైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నడ్డా అన్నారు'

# కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట

**- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

అనంతపురం(శ్రీచక్ర) : కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలఅన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె సోమవారం నుంచి బుధవారం వరకూ ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను బుధవారం ఘనంగా సన్మానించారు. యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## నరవాణె రణం...

భారత పార్లమెంటులో ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల చర్చ జరిగింది. ఇందులో విపక్ష నేత రాహుల్ గాంధీ అసలు అంశంపై మాట్లాడకుండా మాజీ ఆర్మీ చీఫ్ నరవాణె ఆత్మకథలోని అంశాలు ప్రస్తావించారు. 2020 గల్వాన్ ఘటన సమయంలో చైనా దూసుకువచ్చినప్పుడు ప్రభుత్వం ధైర్యం చేయలేదని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భయపడ్డారని పేర్కొన్నారు. అయితే ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు.రక్షణ శాఖలో పనిచేసిన అధికారులు రాసే పుస్తకాలు ప్రచురణకు ముందు రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతి తప్పనిసరి. ఈ పుస్తకానికి అనుమతి ఇవ్వలేదు. కొన్ని అంశాలు మాత్రమే పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పార్లమెంటు నియమాల ప్రకారం నిరాధార అంశాలు, పుస్తకాలు, పత్రికా కథనాలు ఆధారంగా మాట్లాడకూడదు. నరవాణె వాస్తవానికి ప్రభుత్వం సరైన చర్యలే తీసుకుందని పేర్కొన్నారు.ఆసియాలో భారత్?చైనా సంబంధాలు మెరుగుపడితే అమెరికాకు ఇబ్బంది. రాహుల్ ప్రసంగం దీన్ని ఆపే ప్రయత్నంగా కనిపిస్తోంది. అమెరికా సందర్శనల్లో చైనా విషయాలు ప్రస్తావించడం, వాణిజ్య ఒప్పందాల హడావుడి ఈ భావనకు బలం చేకూరుస్తున్నాయి. పార్లమెంటు వేదికను ఉపయోగించి దౌత్య సంబంధాలను దెబ్బతీయాలనే ఉద్దేశం ఉందా అన్న చర్చ ఊపందుకుంది. చైనాతో సరిహద్దు సమస్య విషయంలో మోదీ సర్కారు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించిందని భారత మాజీ సైన్యాధిపతి ఎంఎం నరవణెతెలిపారు. నిర్ణయాలన్నీ కేంద్రీకృతంగా ఉండేవని చెప్పారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ యుద్ధం వైపు మొగ్గు చూపలేదని వెల్లడించారు. సరిహద్దుల్లో తలెత్తిన ఉద్రిక్తతలను రాజకీయ ఆదేశాలు లేకుండా సైన్యమే సొంత నిర్ణయాలతో పరిష్కరించుకోవాలన్నట్లుగా ప్రభుత్వ విధానం ఉండేదన్నారు. సైన్యం కూడా చైనా దురాక్రమణలను సమర్థంగా నిలువరించిందని, అయితే, చాలా వివాదాలు పరిష్కారం కాకుండానే మిగిలిపోయాయని చెప్పారు. చైనాతో సరిహద్దు పరిణామాల మీద దేశ ప్రజలకు పూర్తి అవగాహన కలిగించకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చినపుడు రాజకీయ నాయకత్వం సైనికపరంగా కానీ, దౌత్యపరంగా కానీ మార్గదర్శనం చేయలేదని చెప్పారు. 2020 ఆగస్టు 31న చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించినపుడు కూడా ఏది మంచిదైతే అదే చేయండంటూ నిర్ణయాన్ని తమకే వదిలేశారన్నారు. మొత్తం మీద చైనాను నిలువరించామే కానీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేదని చెప్పారు. నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన బాధ్యతతో పాటు జవాబుదారీతనాన్ని కూడా సైన్యం మీదే పెట్టారని తెలిపారు. అయితే, “మోదీ క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. ఫోర్సె?సను చాలా గౌరవంగా చూసేవారు. ఏం చెప్పినా శ్రద్ధగా వినేవారు” అని నరవణే పేర్కొన్నారు. 2019 డిసెంబరు 31 నుంచి 2022 ఏప్రిల్ 30 వరకు భారత సైన్యాధిపతిగా పనిచేసిన నరవణే జనరల్‌గా తన ప్రయాణాన్ని “ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'' పేరుతో పుస్తకం రాశారు. ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు భారత ప్రభుత్వం అనుమతించలేదు. ఈ నేపథ్యంలో ఆయన పుస్తకంలోని అంశాలను ప్రస్తావిస్తూ కారవాన్ మ్యాగజీన్ 40 పేజీల సుదీర్ఘ వ్యాసాన్ని ప్రచురించింది. చైనా విధానాన్ని రాజకీయ నాయకత్వం కేంద్రీకృతం చేసింది. ప్రధాని కార్యాలయం, భద్రతా సలహాదారు కార్యాలయం చేతుల్లో ఉంటుంది. సైన్యం పదేపదే స్పష్టత కోరాల్సిన పరిస్థితి. నిజానికి ఒకడుగు ముందుకు వేస్తే యుద్ధం అనే పరిస్థితి ఉంటుంది. కానీ, ఏం చేయాలో చెప్పరు. 2020 ఆగస్టు 31 పరిస్థితే ఇందుకు ఉదాహరణ. తూర్పు లద్దాఖ్‌లోని రెచిన్ లా వద్ద నాలుగు చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించాయి. అప్పటికే అదే లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో రెండున్నర నెలల ముందు చైనా చొరబాట్లను నియంత్రించే క్రమంలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతో?షబాబు సహా 20 మంది భారతీయ సైనికులు వీరమరణం పొందారు. అలాంటి పరిస్థితుల్లో రెచిన్‌లా వద్ద భారత ఫార్వార్డ్ పొజిషన్ల వద్దకు చైనా ట్యాంకులు వచ్చేశాయి. ఎదురుదాడి చేయాలా? నియంత్రణ పాటించాలా? 'వాట్ ఆర్ మై ఆర్డర్స్' అని రాజకీయ నాయకత్వాన్ని అడిగాం. ఏది సరైన నిర్ణయమని భావిస్తారో అదే చేయండి అంటూ ప్రధాని నుంచి కింది వారి ద్వారా ఆదేశాలు వచ్చాయి. ఎదురు దాడికి దిగితే యుద్ధంలోకి వెళ్లే అవకాశాలే ఎక్కువ. అది సైన్యం మాత్రమే తీసుకోవాల్సిన నిర్ణయం కాదు. దాంతో మళ్లీ అడిగాం. నిర్ణయం ప్రకటించేందుకు రాజకీయ నాయకత్వం సిద్ధం లేదని సందేశం వచ్చింది. యుద్ధాలను సంబంధించిన నిర్ణయాలను సైన్యానికి వదిలేయకూడదు. దౌత్యం, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ పొత్తులను ప్రభావితం చేసే అంశాల్లో సైన్యాధిపతి నిర్ణయం తీసుకోలేడు. అయితే, నియంత్రణ పాటిస్తూ సైన్యాన్ని మోహరించాం. చివరకు చైనా సైన్యం సంప్రదింపులకు వచ్చింది.లద్దాఖ్‌లో 2020లో చైనా పథకం ప్రకారం ఆక్రమణలకు పాల్పడింది. గల్వాన్‌లోనే కాదు. పలుచోట్ల ఆక్రమణలు జరిగాయి. కొన్ని భారత్ ఆలస్యంగా గ్రహించింది. ఒత్తిడిలో స్పందించాల్సిన పరిస్థితి. సరిహద్దు వెంట పలుచోట్ల ఇరు సైన్యాలు తలపడాల్సి వచ్చింది. గల్వాన్ ఒక్కటే కాదు. చర్చల ద్వారా కొన్నిచోట్ల వెనక్కి తగ్గారు కొన్నిచోట్ల బఫర్ జోన్లు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల పెట్రోలింగ్ మీద నియంత్రణలు పాటించాలని నిర్ణయించారు. అయినా కొన్ని చోట్ల పరిష్కారం కాలేదు. గల్వాన్ దాడి పథకం ప్రకారం జరిగింది. చైనా సైన్యం భారత సైనికులను బంధించి కొట్టింది. భారత్ తీవ్రంగా ప్రతిఘటించి చైనాకు తీవ్ర నష్టం చేయడంతో హఠాత్తుగా స్టేటస్ కో నాటకం ఆడింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు జీవితకాలంలో మరచిపోలేని పాఠం అందించాం ఒకేసారి జరగలేదు. గాయాలతో, మంచు ప్రభావంతో చనిపోయారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు,





ఎమ్మిగనూర్, ఫిబ్రవరి, 5 (శ్రీ చక్ర):- నేడే ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలు జిల్లా కలగట్ల గ్రామానికి వస్తున్న నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారులు ఉన్నత అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, రూట్ బందోబస్తు ఏర్పాట్లు కూడా అత్యంత కీలకమన్నారు. ప్రజలకు, అధికారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో కలుగొట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి బహిరంగ సభ దగ్గర బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులకు,సిబ్బందికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. సిఎం పర్యటనలో క్షేత్రస్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు సెక్టార్ల వారీగా చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.కేటాయించిన విధులలోభాధ్యతయుతంగా అందరు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే రూట్ ఽ రూఫ్ -టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్,హెలిప్యాడ్,సభ ప్రాంగణం తదితర ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు,పోలీసు జాగీలాలు,బాంబ్ స్క్వాడ్ బృందాలతో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు.వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులుకలగకుండాచూసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ నియంత్రణ,రూట్ బందోబస్తు అత్యంత కీలకమన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గాల్లోసిబ్బందిపూర్తిఅప్రమత్తతతోవ్యవహరించాలన్నారు. చేయకూడనవి,చేయవలసినవాటి గురించి తెలిపారు. అనంతరం కర్నూలు ఎస్పీ హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ ను పరిశీలించారు.కాన్వాయ్ రిహార్సల్స్ ట్రయల్ రన్ లో భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యుగంధర్ బాబు, కృష్ణమోహన్ ,కర్నూలు,కడప,నంద్యాల,అన్నమయ్య జిల్లాల డిఎస్పీలు,సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి కీలక అడుగులు

**6 పార్కుల అభివృద్ధికి మంత్రి టీ.జీ. భరత్ శంకుస్థాపన**





కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): నగరంలో పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు మెరుగైన విశ్రాంతి వాతావరణం కల్పించే దిశగా ఉద్యానవనాల అభివృద్ధికి కీలక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.1.05 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఆరు పార్కుల పనులకు మంత్రి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా ఒకేసారి రూ.1.05 కోట్లతో ఆరు పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు పార్కులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తమ తండ్రి మంత్రిగా ఉన్న సమయంలో అనేక కాలనీల్లో పార్కులకు స్థలాలు గుర్తించి అభివృద్ధి చేశారని, అనంతరం వచ్చిన ఎమ్మెల్యేలు వాటిపై నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పార్కులను అభివృద్ధి చేస్తామని, ప్రతి పార్కులో నడకబాటలు, జిమ్ వంటి సదుపాయాలు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన గాలి కోసం విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతుందని చెప్పారు. పార్కుల అభివృద్ధి నగర సౌందర్యాన్ని పెంచడమే కాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పిల్లలు, యువత, వృద్ధులు సేదతీరేలా అవసరమైన సదుపాయాలతో పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో హరిత వాతావరణాన్ని మరింత విస్తరించే చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.కమిషనర్ మాట్లాడుతూ.. 45వ వార్డులోని ప్రేమ్‌నగర్ పార్క్-2ను రూ.15 లక్షలతో, 44వ వార్డులోని ఎంపీఎల్ ఎంప్లాయిస్ కాలనీ పార్క్‌ను రూ.15 లక్షలతో, ఎల్ఐసీ కాలనీ పార్క్‌ను రూ.25 లక్షలతో, 24వ వార్డులోని మధుర్‌నగర్ పార్క్‌ను రూ.15 లక్షలతో, 23వ వార్డులోని సీ క్యాంప్ పార్క్‌ను రూ.15 లక్షలతో, 25వ వార్డులోని బిర్లా భావన్ పార్క్‌ను రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, డిసిపి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు కృష్ణలత, పవన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ,ఖర్చులు కాదు భక్తుల మనోభావాలు మాకు ముఖ్యం-మంత్రి ఆనం

పల్నాడు,కోటప్పకొండలో మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి,గొట్టిపాటి రవి పర్యటించారు. త్రికోటేశ్వరుణ్ణి దర్శించుకున్నారు. రాబోయే మహా శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో మంత్రులు ఆనం,గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు.తిరుణాల్లకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రులు ఆనం,గొట్టిపాటి ఆదేశాలు జారి చేసారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే త్రికోటేశ్వర తిరుణాల్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం. శివరాత్రి రోజున కొండకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. కూటమి ప్రభుత్వ హయాంలో ఏ పండుగ అయినా సామాన్య భక్తులకే పెద్దపీట. రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ఇక ఆన్లైన్ టిక్కెట్ జారీ చేస్తాం. కోటప్పకొండలో కూడా త్వరలో ఆన్లైన్లో టిక్కెట్లను జారీ చేయబోతున్నాం. కోటప్పకొండ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేశామని అన్నారు.ఆదాయ,ఖర్చులు కాదు భక్తుల మనోభావాలు మాకు ముఖ్యం. విజయవాడ దుర్గగుడిలో గత ఏడాది నుంచి క్యూ లైన్ లో వచ్చే భక్తులకు ఉచితంగా ఒక లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నాం. ఈ ఏడాది నుండి శ్రీశైలం, శ్రీ కాళహస్తి,కోటప్పకొండలో కొత్తగా అమలు చేయబోతున్నాం. కోటప్పకొండ గిరి ప్రదక్షణ కోసం కొత్త రోడ్డుని..త్వరలోనే నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకుంటానీ. ప్రభుత్వం నుండి తీసుకున్న కోటప్పకొండ పాత బకాయిలు మొత్తం మాఫీ చేస్తున్నాం. ఈ ఏడాది కోటప్పకొండ తిరుణాల్ల కోసం ప్రభుత్వం నుండి 30 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు.





# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎస్సీ గురుకుల విద్యార్థులు ఎంపిక




కోట : ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర):నెల్లూరు ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్లకూరు గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలలో కోట ఎస్సీ గురుకుల విద్యార్థులు సుమారు 20 మంది విద్యార్థులు పలు ఆటల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.అంతేకాకుండా ఆయా విద్యార్థులకు శిక్షణ అందజేసిన ఈ టి వై.రమణయ్య,కోచ్ శ్యాంసన్ లను పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

**గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతులుమీదుగా...,**
**సీఎం రిలీఫ్ ఫండ్ అందుకుంటున్న కోట టీడీపీ నాయకులు...,**



కోట : ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర):అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందినవారికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులును గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతులుమీదుగా కోట టీడీపీ నాయకులు అందుకున్నారు.ఈ సందర్భంగా గురువారం టీడీపీ కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులును డివిజన్ స్థాయిలో ఉండే మండలాల పరిధిలోని వారికీ అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత కార్యక్రమంలో మండలంధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,చిల్లకూరు దశరథరామి రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కొకర్ల మధు యాదవ్ లు ఉన్నారు.

# నేడు చెవి ముక్కు గొంతు డాక్టర్ రాక

కోట : ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర):నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ నుండి చెవి,ముక్కు, గొంతు డాక్టర్ నాగేంద్ర నేడు (శుక్రవారం) కోటకు వస్తున్నట్లు జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో గొంతు,చెవి,ముక్కు సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతినెల 1వ, మూడవ శుక్రవారం కోట పట్టణంలోని ఎన్ సీ ఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ ఆసుపత్రిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాక్టర్ నాగేంద్ర అందుబా టులో ఉంటారన్నారు.అపాయింట్మెంట్ కొరకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 9100 327129, 04068 334455 నంబర్లను సంప్రదించాలన్నారు

# తిరుమల లడ్డులో కల్తీ చేసి క్షమించరాని నేరం చేశారు

పల్నాడు ,నరసరావుపేటలో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.నరసరావుపేట జనసేన ఇంచార్జి జిలాని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిని భ్రష్టు పట్టించారు. వైసీపీ పెద్దలు తిరుపతిని కేవలం ఆదాయ వనరుగా మాత్రమే చూశారు. పాలు,పెరుగు,వెన్న లేకుండా నెయ్యి ఎలా వచ్చిందో వైసీపీ పెద్దలు సమాధానం చెప్పాలి. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిపి వైసీపీ నేతలు చేయరాని తప్పు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి తప్పు చేసిన ఎవర్ని వదలడు. స్వామి సేవ ఒక మహాభాగ్యంగా భావించి చేయాలి,అందులో కూడా అవినీతి వైసీపీకే సాధ్యం అయింది. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని హిందువులు భావిస్తున్నారు. కెమికల్స్ కలిపి నెయ్యి తయారు చేయడం సిగ్గుచేటు.తిరుమల లడ్డులో కల్తీ చేసి క్షమించరాని నేరం చేశారని ఆరోపించారు.

## తాత్కాలిక మున్సిపల్ కార్యాలయానికి ప్రవేశ పూజ

**సోమవారం నుండి పూర్తి సేవలు అక్కడి నుంచే..**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): కర్నూలులోని వెంకటరమణ కాలనీ ఫ్రైడ్ ప్లాజాలో నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయానికి గురువారం కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రవేశ పూజ నిర్వహించారు. నూతన కార్యాలయ భవనంనిర్మాణంలో భాగంగా ఎన్.ఆర్.పేటలో ఉన్న ప్రస్తుత మున్సిపల్ కార్యాలయ కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత కార్యాలయాన్ని అశోక్‌నగర్ పంప్ హౌస్‌కు ఆనుకుని వెంకటరమణ కాలనీ ప్రధాన రహదారిలోని కేఎంసి ఫ్రైడ్ ప్లాజాకు తరలిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం నుంచి వెంకటరమణ కాలనీలోని కేఎంసి ఫ్రైడ్ ప్లాజా నుంచే నగరపాలక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత సేవలను అక్కడే పొందాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డిసిపి వెంకటరమణ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు సందర్భంగా ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు




శిరివెళ్ళ. మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో గల పాత శిరివెళ్ల ఏరియాలో ఉన్నటువంటిహజరత్ సయ్యద్ షానేశా ఉరుసు సందర్భంగా గ్రామపంచాయతీ తరపున ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విన్ కుమార్ పేర్కొన్నారు. 5, 6, 7,తేదీలలో 3 రోజుల పాటు జరగనున్న ఉరుసు మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని వందలాదిగా భక్తులు పాల్గొంటారని అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అక్కడ ఉన్న చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల పరిశుభ్రతకు కృషిచేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేసినట్లు తెలియజేశారు. 5న గంధం 6న ఉరుసు 7 జారతలు నిర్వహిస్తున్నందున తరలివచ్చే భక్తులు కళాకారులు బొమ్మల దుకాణం వ్యాపారులు ప్రతి ఒక్కరు దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈఓ అశ్విని కుమార్ సూచించారు.

## డబ్ల్యూటిఐటిసి పాలక మండలిలోకి శ్రీధర్ గోనేపల్లి



హైదరాబాద్ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి పాలక మండలి సభ్యుడిగా ప్రముఖ అంతర్జాతీయ ఐటీ నిపుణుడు శ్రీధర్ గోనేపల్లిని నియమించినట్లు డబ్ల్యూటిఐటిసి ప్రకటించింది. ఈ నియామకానికి మండలి పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు సంస్థ తెలిపింది.కెనడా పౌరసత్వం కలిగిన శ్రీధర్ గోనేపల్లి, కెనడా, అమెరికా, భారత్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న టెక్‌ఎస్‌ఎంఈ ఇన్కార్పొరేషన్ సంస్థకు సీఈఓగా ఉన్నారు. 25 సంవత్సరాలకు పైగా ఐటీ రంగ అనుభవం కలిగిన ఆయన, 10కిపైగా దేశాల్లో పలు కీలక సాంకేతిక ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించారు. ఏఐ, ఆటోమేషన్ కన్సల్టింగ్, ఐటీ ప్రాజెక్ట్ డెలివరీ, ఏఐ ఆధారిత స్టాఫింగ్ సొల్యూషన్స్, ఇన్నోవేషన్ మరియు ప్రాసెస్ ఆప్టిమైజేషన్ వంటి రంగాల్లో ఆయన సేవలు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఇప్పటివరకు 5,000కుపైగా ఐటీ నిపుణులకు మెంటార్‌గా మార్గదర్శనం చేయడం విశేషం.ఈ సందర్భంగా డబ్ల్యూటిఐటిసి ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ,"ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నోక్రాట్లను ఒక వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో డబ్ల్యూటిఐటిసి ముందుకెళ్తోంది. అంతర్జాతీయ అనుభవం, ఏఐ ఆధారిత టెక్నాలజీ నైపుణ్యం కలిగిన శ్రీధర్ గోనేపల్లి గారి చేరికతో మా పాలక మండలికి మరింత గోనేపల్లి,"ప్రపంచ తెలుగు ఐటీ సమాజాన్ని కలుపుతూ ముందుకు తీసుకెళ్తున్న డబ్ల్యూటిఐటిసిలో భాగమవడం గర్వంగా ఉంది.

# సీఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కోసం ఇక్కడ వైసీపీ సభ

**అది రాయలసీమ ఎత్తిపోతల కాదు, నెల్లూరు ఎత్తిపోతల పథకం**

**రాయలసీమ పేరుతో వైసీపీ ప్రజా ధనం దోసుకునేందుకే నెల్లూరు ఎత్తిపోతల**

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**





నంద్యాల, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళు తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని, రాయలసీమను వైసీపీ నయవంచన చేసిందని, రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు.జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ. 60 కోట్ల కు మరమ్మాతులకు ఖర్చు చేయాల్చి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యం గా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వైసీపీ సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు. సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని, అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వైసిపి పట్టించుకోలేదనీ, క్యూసెక్కులు అంటే తెలియని వాళ్లు వైసిపిలో ఉన్నారనీ, సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు. ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలధీశారు. రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, వైసీపీ లో క్యూసెక్కు, టీ ఎం సి లకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు. రాయలసీమ పేరుతో జగన్ దోసుకున్న నిధులు జగన్ నుంచి రికవరీ చేసి పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణ తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, జి ఎన్ ఎస్ ఎస్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టులు చేపట్టారని బైరెడ్డి గుర్తు చేశారు. మన రాయలసీమ బిడ్డ, పులివెందుల బిడ్డ న్యాయం చేస్తారు అనుకుంటే జగన్ పాలనలోనే రాయలసీమ ఎక్కువ మోసపోయిందని, నయవంచనకు గురైందని, రాయలసీమ పేరుతో వైసీపీ దోపిడీకి పాల్పడిందని బైరెడ్డి తీవ్ర ఆరోపణ చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరచిపోయారని, కడప జిల్లా లోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్లు ఒక్క ఎకరాకు పారుదల లేకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు, జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు ఇస్తుందని జగన్ ఇది రైతులను మోసం చేయడం కాదా అని బైరెడ్డి నిలధీశారు. రాయలసీమ ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చి వారిని విస్మరించడం వల్లే రాయలసీమ లో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని బైరెడ్డి అన్నారు. ఇప్పటికైన వైసీపీ నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ ఛైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు రోళ్లపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, కోట మురళి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి సహకరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**340-సి రహదారిలో ఆస్తి కోల్పోయే**

**యజమానులతో సమావేశం**






కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): నగర పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య కూడలి నుండి కెవిఆర్ గార్డెన్స్ వరకు చేపట్టనున్న 340-సి రహదారి విస్తరణలో ప్రభావితమయ్యే ఆస్తి యజమానులు నగరాభివృద్ధికి స్వచ్ఛం దంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోషి ఫంక్షన్ హాల్లో ఎన్‌హెచ్-340 రహదారిలో ప్రభావిత ఆస్తి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ అత్యంత కీలకమని, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆస్తులు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్ల రూపంలో, భవనాలకు నగదు రూపంలో తగిన పరిహారం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొందరికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు పేర్కొంటూ, మిగిలిన వారికి కూడా త్వరలో అందించనున్నట్లు వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, సమగ్ర నగరాభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభావితుల్లో ఇప్పటికే ఏడుగురికి టిడిఆర్ బాండ్లు అందజేసినట్లు తెలిపారు. మరో 20 మందికి పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పత్రాలన్ని సమర్పించి ప్రభావితులందరూ ఒకేసారి సహకరిస్తే పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేసి, రహదారి విస్తరణ పనులను వేగంగా ప్రారంభించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో డిసిపి వెంకట రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు అభినయ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యార్థి,యువజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్,




ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 5 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని అలాగే పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఐదు నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని కోరుతూ కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయని తెలిపారు.ఈ ప్రాంతాలు ప్రజలు నిత్యం వలసలకు నిలయమని సూచించారు. ఇక్కడ ప్రాంత ప్రజలు కరువు కాటకాలతో అల్లాడిపోతున్నారు కాబట్టి 5 నియోజకవర్గాలకు జిల్లా హెడ్ క్వాటర్ కర్నూలునే 5 నియోజకవర్గ ప్రజలకు విద్యా ,వైద్యం,పరిపాలన కోసం వెళ్లాలిన్న కర్నూల్ కె వెళ్లాల్సి వస్తుందని అన్నారు.పశ్చిమ ప్రాంతాలు నుండి కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్ కు వెళ్లాలన్న సుమారు 70 నుండి 150 కిలోమీటర్లకు దూర భారం ప్రయాణించాల్సి వస్తుందన్నారు.అందుకు ఈ నాలుగు నియోజకవర్గాలు అయిన మంత్రాలయం,ఆదోని, పత్తికొండ, ఆలూరు కు అందుబాటులో మధ్యలో ఉన్న ప్రాంతం ఒక్క ఎమ్మిగనూరు మాత్రమేనని తెలిపారు.ఎమ్మిగనూరు ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రాంతాలైన ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి పాటుపడతాయని తెలిపారు. ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు.ముఖ్యంగా ప్రభుత్వానికి ఆదాయం భారం లేకుండా ఎమ్మిగనూరు నియోజవర్గం బనవాసిలో ఎర్రనెలలుతో కూడిన వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి.ఇక్కడ ప్రభుత్వ భవనాలు నిర్మించుకొని పరిపాలన కూడా కొనసాగించవచ్చు అన్నారు.ఇప్పటికే ఇక్కడ ప్రభుత్వ జాతీయ,రాష్ట్ర విద్యా సంస్థలు ఉండడంతోపాటు ఎగువన తుంగభద్ర నది ఉండటం చేత ప్రజలకు త్రాగనీరు, సాగునీరుకు మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు ప్రాంతం శాంతికి నిలయం అని దానితోపాటు అన్ని మతాలకు, కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతం కాబట్టి ఇక్కడ అనేక మంది చేనేతనను నమ్ముకొని చేనేత కార్మికులు నివసిస్తున్నారు.వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడంతో ఎక్కడో ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి వస్త్రాలకు మార్కెట్లో భారీ డిమాండ్ పెరుగుతుండడంతో అక్కడ ఉన్నవారు ఎక్కువ సంపాదించుకుంటున్నారు.ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా ఇదే చేనేత బ్రాండ్ తో దేశ విదేశాలకు వస్త్ర, వ్యాపార రంగానికి ఊతమిస్తుందని తెలిపారు.ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు.ఈ ప్రాంతం లో పుట్టిన చేనేత భగీరథుడు పద్మశ్రీ మచాని సోమప్ప అలాగే ఇదే ప్రాంతాన్ని హక్కున చేర్చుకుని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు ఇచ్చిన పేదల పెన్నిధి మాచాని సోమప్ప, హాసన్ బెగ్ అలాగే రాజకీయంగా ఇద్దరు సీఎం లు ఇదే నియోజకవర్గం నుండి ఎన్నికైన దామోదరం సంజీవయ్య ,కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, ఇదే టిడిపికి కంచుకోట అని తెలిపారు. ఏనాటికైనా గెలిచే మొదట వరుసలో ఉండే నియోజవర్గం ఎమ్మిగనూరు అలాంటి నియోజవర్గం నుండి 18 ఏళ్ళు మంత్రిగా కొనసాగిన మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ఉన్న ప్రాంతం.పక్కన ఉన్న ఇరు రాష్ట్రాలకు జాతీయ,రాష్ట్ర విశాలమైన రోడ్డు రవాణా వ్యవస్థ కలిగిన ప్రాంతం. ఎమ్మిగనూరుకు ఎడమ పక్కన మంత్రాలయం దేవస్థానం ఉండటం చేత దేశం నలుమూల నుండి భక్తులు వస్తూ, పోతూ ఉంటారు.ఇప్పటికే ఎమ్మిగనూరు వైపు దేవస్థానంకు సంబంధించిన కట్టడాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు.ఎప్పటికైనా మంత్రాలయం, ఎమ్మిగనూరులోకి కలిసిపోతుందన్నారు.ఎమ్మిగనూరు కుడి పక్కన ఆదోని ఉండటం వలన ఇప్పటికే కొంత కలిసిపోయిందని భవిష్యత్తులో మంత్రాలయం - ఎమ్మిగనూరు- ఆదోని జంట నగరాలుగా ఏర్పడతాయన్నారు.ఎమ్మిగనూరును జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రాంతం ఉన్న అన్నీ నియోజవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇక్కడ ఉన్న ప్రజలకు విద్యా ,ఉపాధి అవకాశాలు ఏర్పడి పూర్తిగా వలసలను నివారించవచ్చన్నారు.ఎమ్మిగనూరు జిల్లా కేంద్ర ఇక్కడ ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని విద్యార్థి,యువజన,ప్రజాసంఘాల, జేఏసీ నాయకులు,కార్యకర్తలు కలిసి సీఎంని కలిసి కోరడమైనది.ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు.ఆదోని లో రైల్వే వ్యవస్థ ఉండడంతో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించారు.పత్తికొండను రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగానికి ఊతమిచ్చే విధంగా అభివృద్ధి చేయాలన్నారు.మంత్రాలయం ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని,మినీ ఎయిర్ పోర్ట్ ను కూడా నిర్మించాలన్నారు.ఆలూరులో వేదవతి ప్రాజెక్టును నిర్మించి రైతంగానికి లక్షల ఎకరాలకు సాగునీరు,తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతులకు ఆర్డీఎస్ కుడి కాల్వను నిర్మించి త్రాగునీరు,సాగునీరు ఇవ్వాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు, పలు వామ పక్ష పార్టీల నాయకులు, జేఏసీ నాయకులు, రైతు కూలీ సంఘం నాయకులు కోరడమైనది.

# ఆర్టీసీ బస్టాండ్ సమీకంగా అతనికి చేసిన సబ్ కలెక్టర్ పులి శ్రీనివాసులు



మార్కాపురం ఫిబ్రవరి 5 ( శ్రీచక్ర)మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. గురువారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగు దొడ్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ఆవరణలో టాయి లెట్స్ శుభ్రంగా లేకపోవడంపై అసహైన వ్యక్తం చేశారు. ప్రయాణికు లకు ఎలాంటి అసౌక ర్యం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ డిఎం లావణ్య కు సూచనలు చేశారు. సందర్భంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ లో మరుగు దొడ్లకు 10 రూపాయ లు తీసుకుంటున్నార ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటా మని ఆర్.టి.సి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఆర్.టి.సి డి.ఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సుబేదార్ హోని లెఫ్టినెంట్ వై. వెంకటరమణ.పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించినకాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ

మార్కాపురం ఫిబ్రవరి 5 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా, కంభం మండలం, తురిమెళ్ళ గ్రామం:తురిమెళ్ళ గ్రామానికి చెందిన సుబేదార్ హోని లెఫ్టినెంట్ వై. వెంకటరమణ భారత సైన్యంలో సుమారు 30 సంవత్సరాల పాటు నిబద్ధతతో సేవలందించి, ఈనెల 03-02-2026న బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై విధులు నిర్వహిస్తున్న సమయంలోనే వీరమరణం పొందారు. దేశ రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్రగ్భ్బాంతి వ్యక్తం చేస్తున్నారు.వారి పార్థివ దేహాన్ని ఈరోజు తురిమెళ్ళ గ్రామానికి తీసుకువచ్చి, భారత సైనికుల ఆధ్వర్యంలోవ వందనం మధ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి హాజరై, వెంకటరమణ గపార్థివ దేహానికి పూలమాల వేసి గౌరవ నివాళు లు అర్పించారు. దేశ సేవలో ఆయన చూపిన త్యాగం యువతకు ఆదర్శమనిఆయనఅన్నారు.అంతిమయాత్రలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసులు, వివిధ శాఖలఅధికారులు,ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సైనికుల గౌరవ వందనం, దేశభక్తి నినాదాల మధ్య వీర జవాన్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామం మొత్తం విషాదఛాయలులలుముకున్నాయి.దేశ భద్రత కోసం మూడు దశాబ్దాల పాటు కష్టపడిన వెంకటరమణ సేవలను స్థానికులు స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు. ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకం కలిసిన స్టేట్ .స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్



మార్కాపురం ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ కాశింవలి సోను, బి కొండల్ ప్రజాపతి, డి కాశిం, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రకృష్ణ అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చిన గోపాలుడు

మార్కాపురం ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవలలో భాగంగా శ్రీకృష్ణ అవతారంలో హంస వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు, సిద్ధం శివకుమార్ ధర్మాపత్ని నిర్మల, క్రీశే గోపు వెంకటయ్య ధర్మపత్ని శ్రీదేవి ఉభయదాతలుగావ్యవహరించారు, కోలాట కార్యక్రమం నిర్వహించారు బ్రహ్మోత్సవాలు ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పర్యవేక్షణలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు





# బందనపూడి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన. రూ.49.50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం





కాజులూరు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర)కాజులూరు మండలం బందనపూడి, మతుకుమిల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయా గ్రామాల సర్పంచులు అధ్యక్షతన శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి . ఈసందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీడీవో జె. రాంబాబు, కూటమి పార్టీ నాయకులు సమక్షంలో వాసంశెట్టి సత్యం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బందనపూడి గ్రామంలో మూడు అభివృద్ధి పనులకు రూ.37 లక్షలు, అదేవిధంగా మతుకుమిల్లి గ్రామంలో రెండు రోడ్డు పనులకు రూ.12.50 లక్షలు మంజూరు చేయగా, మొత్తం రూ.49.50 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు నిత్యావసర అవసరాలు సులభంగా చేరనున్నాయని వాసంశెట్టి సత్యం తెలిపారు. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో రామచంద్రపురం నియోజకవర్గానికి అనతి కాలంలోనే సుమారు 200 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు.అభివృద్ధి,సంక్షేమంసమపాళ్లలోఅందిస్తూకూటమిప్రభుత్వంముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ,మతుకుమిల్లి సర్పంచ్ పెట్టా వీర నాయుడు,డిడీపి సీనియర్ నేత,నారాలోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి పంచాయతీ రాజ్ జె ఈ శంకర్, దడాల నాగార్జున, పెంకే సాంబశివరావు, బలుసు శివప్రసాద్, తాతబ్బాయి, యర్రంనీడి గోవిందు, సలాది సాయిబాబా, హరి, పెదబాబు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

# రాయలసీమకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను వెంటనే పూర్తి చేసి రైతులకు శాశ్వతంగా నీటిని విడుదల చేయాలి



ఎమ్మిగనూరు,రూరల్ ,ఫిబ్రవరి,5 (శ్రీ చక్ర):-రాష్ట్రంలోని రాయలసీమ హక్కు గా రావాల్సిన కృష్ణ నదీ జలాల వాటాను కాపాడే ఇన్సూరెన్స్‌లాంటి కీలక నిర్మాణమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక స్పష్టం చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో పాటు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తయ్యే వరకు రాయలసీమకు శాశ్వతంగా నీటి భద్రత ఉండదని, అందుకే ఈ రెండు ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేయడం అత్యవసరమన్నారు. రాయలసీమ దశాబ్దాలుగా నీటి కష్టాలతో అల్లాడుతున్న ప్రాంతమని, కృష్ణ జలాలపై న్యాయమైన హక్కులు ఉన్నప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకున్న చీకటి ఒప్పందాల కారణంగా ఆ నీరు రాయలసీమకు చేరడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారానే రాయలసీమకు పూర్తిగా న్యాయమైన నీటి వాటా సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని లక్షలాది ఎకరాల వ్యవసాయానికి సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం పూర్తిగా లభిస్తుందని తెలిపారు.ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదని, రాయలసీమ అభివృద్ధి చెందితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, వ్యవసాయం నిలబడితే గ్రామీణ జీవనం పుంజుకుంటుందని స్పష్టం చేశారు.ఈ దిశగా నిజాయితీగా పనిచేసిన నాయకుడు దివంగత మహానేత, అపర భగీరథుడు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అనిఆయనే రాయలసీమకు సాగునీటి ఆశ చూపించారని గుర్తు చేశారు.ఆ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువెళ్లిన నాయకుడు వారి తనయుడు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డినని ఆమె తెలిపారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కాలంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు నిజమైన వేగం వచ్చిందని, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు.యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవ సరం ఉందని ఆమె పిలుపుని చ్చారు .వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తేనే రాయలసీమకు నీటి భద్రత, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు ఎప్పుడు కూడా ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, అన్న దాత- సుఖీభవ అంటూ రైతులకు కుచ్చుటోపి పెట్టిన ఘనత ఈ కూట మి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాయలసీమ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వైఎస్ఆర్సిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. పోతిరెడ్డి పాడుహెడ్ రెగ్యులేటర్ వద్ద నిర్వహిం చిన భారీ బహిరంగ సభలో బుట్టా రేణుక ప్రసంగిస్తూ వెల్లడించారు.

# దేవగుడి భూపేష్ రెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకారం విజయవంతం చేద్దాం టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మిద్దె మురళి




పులివెందుల ఫిబ్రవరి 5 ఏడవ తేది శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరంలోని సున్నం బట్టీల సమీపంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం జరగనుంది ఈ సందర్భంగాతొండూరు మండలం మడూరు గ్రామం తన స్వగృహమునందుమిద్దె మురళి మాట్లాడుతూ చదిపిరాళ్ల రాజకీయ వారసుడిగా 2021 సంవత్సరంలో జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి పేదవారి వారి సమస్యలు తీరుస్తూ అండగాఉంటూ రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి కడప ఎంపీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది అయినా కూడ ఎక్కడ జంకకుండా పేదవారి సమస్యలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ యువతి యువకులకు ఉపాధి చూపిస్తూ మరియు అభివృద్ధి చేస్తూ ఉన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఏవి అప్పజెప్పిన అందరినీ కలుపుకొని విజయవంతం చేస్తూ ఉన్నారు పార్టీ గుర్తించి కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో టీడీపీకి దిశా నిర్దేశం చేసే రాజకీయ ఘట్టంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి కడపలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయంలో ఆవరణలో భూపేష్ రెడ్డి తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులంతా కూడా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు కావునకు టిడిపి కుటుంబ సభ్యులు టిడిపి అభిమానులు దేవగుడి కుటుంబ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని వారన్నారు

# సామూహిక ఎలుకల నివారణకు ఉచిత ముందు పంపిణీ.వ్యవసాయ అధికారి అశోక్



కాజులూరు, ఫిబ్రవరి 5( శ్రీచక్ర) కాజులూరు మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించను న్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలియజేశారు. ఈమేరకు ఆయన గురువారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీ పై ఇచ్చే బ్రోమోడోడియోన్ ఎలుకల మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. కాజులూరు మండలానికి 84 కేజిలులు బ్రోమోడోడియోన్ ఎలుకలు మందును కేటాయించారని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టి పంట నష్టాన్ని నివారించాలని వ్యవసాయ అధికారి అశోక్ తెలిపారు.

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి ధర్మకర్తల మండలి సభ్యులుగా నియామకం

### ఇమ్మడిమ్మడి కాశీనాథనీ సన్మానించిన పాలకమండలి సభ్యులు




మార్కాపురం ఫిబ్రవరి 5 (శ్రీ చక్రం)మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు పురాతనమైన, ప్రసిద్ధి గాంచిన మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవస్థాన కమిటీ ధర్మకర్తలుగా జనసేన పార్టీ తరుపున ఎన్నికైన విజయరావు నరసింహారావు మరియు మండ్ల వెంకటయ్య జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ ని కలిసి శాలువాలతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ధర్మకర్తలుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన కళ్యాణ్కి మరియు మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, కంబం వెంకట రమణ, బట్టగిరి మురళీధర్ రెడ్డి, షేక్ అన్ను, ప్రసాద్, ఫణీంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.×

# రామచంద్రపురం ఎంఈఓగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకారం





రామచంద్రపురం, ఫిబ్రవరి 5( శ్రీచక్ర)పదవ తరగతి ఎస్ ఎ 1 పరీక్ష పేపర్ లీకైన కారణంగా సస్పెండ్ అయి 13 నెలలుగా విధులకు ఆయన దూరమయ్యారు. కాగా తిరిగి రామచంద్రపురం అదే పోస్ట్ లో ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఎపియుఎస్)అభినందనలు తెలియజేసింది. దుస్సాలువా పుష్పగుచ్చాలతో సత్కరించి ఎపియుఎస్ డైరీ, క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపియుఎస్ జిల్లా అధ్యక్షుడు వాడ్రేవు శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలిశెట్టి మూర్తి, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాకినీడి సత్యనారాయణ, రేఖ రామలక్ష్మి, సిహెచ్ ముత్తయ్య, కవల వీరన్న, మణికంఠ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభకు చిరంజీవి...?

విజయవాడ, ఫిబ్రవరి 5, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.



అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

## లాభాల్లోకి వైజాగ్ స్టీల్ ప్లాంట్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 5, విశాఖ ఉక్కు మళ్లీ లాభాల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అందించిన ఊతం విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల దిశగా పయనింప చేసేందుకు దోహదపడింది. ఏడాదిన్నరలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో యాభై నాలుగు కోట్ల లాభాన్ని ఆర్జించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ఆ ప్లాంట్ సీఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. 2024-25 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్ ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్ లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్ధ్యంతో పనిచేయగలిగామని అన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్లు లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్ కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్ ను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయ్యింది అన్నారు. విశాఖ స్టీల్ అంటే ప్రసిద్ధి అని దానిని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వంతో పాటు ఉద్యోగులు కూడా తీసుకోవాలని సూచించారు.

## అంబటి అరెస్ట్ - వైసీపీ ప్లాన్ బి

గుంటూరు, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు ఎవరికీ అర్థం కానంత గజిబిజిగా మారాయి. కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, అసలు నెయ్యే వాడలేదని చెప్పడం, మాజీ టీటీడీ అధికారుల పేర్లు బయటకు రావడం వైసీపీని డిఫెన్స్‌లో పడేసింది. అదే సమయంలో జంతువుల కొవ్వులేదన్న అంశం ఆధారంగా ఎదురుదాడి ప్రారంభించింది. ఈ సమయంలో హఠాత్తుగా రాజకీయం మారిపోయింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి నేతలు ఉద్దేశపూర్వకంగా అత్యంత అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం ప్రారంభించారు. ఇదంతా ఓ డైవర్షన్ గేమ్‌గా కనిపిస్తోంది. అంబటి రాంబాబు కారులో కూర్చుని మీడియా ప్రతినిధిని పిలిపించుకుని మరీ బూతులు తిట్టడం యథాలాపంగా జరిగింది కాదని స్పష్టమవుతోంది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం కచ్చితంగా స్పందిస్తుందని, అరెస్టులు జరుగుతాయని వారికి ముందే తెలుసు. అరెస్టు జరిగినప్పుడు దాన్ని రాజకీయ కక్ష గా చిత్రించడం, కాపు సామాజికవర్గ కార్డును వాడటం ద్వారా వైసీపీ తన క్యాడర్‌లో మళ్లీ ఊపు తీసుకురావాలని చూస్తోంది. అంబటిని 14 రోజుల రిమాండ్‌కు పంపడం, ఆయనపై 16కు పైగా కేసులు నమోదు కావడం ద్వారా ఒక రకమైన పొలిటికల్ విక్టిమైజేషన్ ఇమేజ్‌ను సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది.వైసీపీ నేతలు సృష్టించిన ఈ బూతుల డైవర్షన్ ట్రాప్‌లో పడకుండా కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. అరెస్టులు, దాడుల వల్ల టాపిక్ మారుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు, వెంటనే తన నేతలను అలర్ట్ చేశారు. చర్చను మళ్లీ లడ్డూ అంశంపైకే తీసుకువచ్చేలా మంగళవారం కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం సిట్ నివేదికకే పరిమితం కాకుండా, అందులోని లోపాలను , అసలు సూత్రధారులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా వైసీపీ బూతుల డైవర్షన్ ప్లాన్‌ను చెక్ పెట్టి, మళ్లీ లడ్డూ అస్త్రంతోనే వారిని డిఫెన్స్‌లోకి నెట్టింది.ఏపీ రాజకీయాల్లో ఈ మలుపులు అంతా ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారమే సాగుతున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ తరపున ప్లాన్ చేస్తున్నది ఎవరో కానీ.. చర్చను లడ్డూ కల్తీ వంటి సెంటిమెంట్ ఇష్యూ నుంచి రాజకీయ ప్రతీకారం ఇష్యూలోకి మార్చడంలో కొంతవరకు సక్సెస్ అయ్యారు. అయితే, చంద్రబాబు తన అనుభవాన్ని రంగరించి, కేబినెట్ నిర్ణయాల ద్వారా మళ్లీ బంతిని వైసీపీ కోర్టులోకి విసిరారు. ముఖ్యంగా పయ్యావుల కేశవ్ వంటి మంత్రులు ఈ కమిషన్ కేవలం విచారణే కాకుండా, సిస్టమ్‌లోని లోపాలను సరిదిద్దేందుకే అని చెప్పడం ద్వారా ప్రభుత్వానికి ఉన్న క్లీన్ ఇంటెన్షన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.రాజకీయ పార్టీలు తమ వ్యూహాల కోసం టాపిక్స్‌ను డైవర్ట్ చేస్తున్నా, ప్రజలు మాత్రం లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులు ఎవరో తెలియాలని బలంగా కోరుకుంటున్నారు. బూతులు మాట్లాడే నేతలకు చట్టం పవర్ చూపించడం ఒక ఎత్తు అయితే, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని శిక్షించడం మరో ఎత్తు. వైసీపీ నేతలు సానుభూతి కోసం ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వం న్యాయం కోసం విచారణ కమిషన్‌ను నమ్ముకుంది. ఈ డైవర్షన్ గేమ్ లో అంతిమంగా ఎవరిది పైచేయి అవుతుందన్నది ముందు ముందు తెలియనుంది.

## అరవ బలిపశువు అయ్యారా...

కడప, ఫిబ్రవరి 5, రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెనక కుట్ర జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. అరవశ్రీధర్ చేసింది తప్పే. వివాహిత మహిళతో సంబంధాన్ని కొనసాగించడాన్ని ఎవరూ అంగీకరించరు. అలాగే మహిళ కూడా ఎమ్మెల్యే కావడంతో అరవ శ్రీధర్ అంటే ఇష్టపడి దగ్గరయ్యారు. అయితే వీరు విడిపోవడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై లైంగిక వేధింపులు రావడంతో జనసేన పార్టీ వెంటనే త్రిసభ్య కమిటీని నియమించింది. నిన్న విచారణ కూడా పూర్తి చేసింది. నివేదిక ఏమిస్తుందన్నది చూడాలి. అయితే అరవ శ్రీధర్ వ్యవహారంలో కొత్త కోణం బయటపడుతుంది. ఎస్సీ యువకుడు కావడంతో కొందరు కావాలనే తమ పట్టు నుంచి జారి పోతారని భావించి ఇద్దరి మధ్య గ్యాప్ క్రియేట్ చేశారంటున్నారు.జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై పోలీసు కేసు కూడా నమోదయింది. ఓ మహిళా ఉద్యోగి లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనం కలిగించింది. మరొకవైపు అరవ శ్రీధర్ ను సదరు మహిళ పాతిక కోట్ల రూపాయలు డిమాండ్ చేసి బెదిరించిందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఓ మహిళ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసినా అరవ శ్రీధర్ పై కేసు నమోదు చేయలేదని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఎట్టకేలకు అరవ శ్రీధర్ పై కేసు నమోదైంది. తిరుపతి జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కూడా ఈ కేసులో దర్యాప్తును వేగంగా కొనసాగించి వాస్తవాలు బయటకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి.అయితే సాధారణంగా ఎస్సీ నియోజకవర్గం అంటే అగ్ర కులాల పెత్తనం ఉంటుంది. దాదాపు అన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ ఎస్సీ ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాల నేతల పెత్తనం ఎక్కువగా కనపడేది. కొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతారు. చాలా మంది ఎమ్మెల్యే పదవి చాలు అని మౌనంగా ఉంటారు. అరవ శ్రీధర్ కు రైల్వే కోడూరులో అసలు పనే లేదట. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అసలు పెత్తనం చేసేది మాత్రం టీడీపీకి చెందిన నేతగా చెబుతున్నారు. అతని కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుంది. ఇద్దరు కలసి ఉండాలని భావించినా ఆ మహిళ అరవ శ్రీధర్ కు తోడుగా ఉంటే తమ పనులు చెల్లుబాటు కావని భావించి ఇద్దరినీ దూరం చేశారంటున్నారు. తొలి నుంచి అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి సేవకుడిగానే ఉంటున్నారన్నది టాక్.గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రైల్వే కోడూరు నియోజకవర్గం అభ్యర్థిగా యనమల భాస్కరరావును బహిరంగంగానే ప్రకటించారు. యనమల భాస్కర్ రావు స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తి కావడంతో అతను ఎమ్మెల్యే అయితే తమ పనులు సాగవని భావించి టీడీపీ నేత ఒకరు చక్రం తిప్పి చివరి నిమిషంలో వైసీపీలో ఉన్న అరవ శ్రీధర్ ను జనసేనలోకి చేర్పించి టిక్కెట్ ఇప్పించారంటున్నారు. అరవ శ్రీధర్ ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన, ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా నాలుగో స్థానంలోనే ఉంటారని చెబుతున్నారు. ఆ టీడీపీ నేత కుటుంబంలోని ముగ్గురు ముందు వరసలో ఉంటారు. పనిపాటా లేక ఈ యువతికి దగ్గరయ్యారన్నది అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఆ యువతి చదువుకున్నది కావడంతో తమకు ఇబ్బందిగా మారుతుందని భావించి టీడీపీ నేత ఇద్దరినీ దూరం చేయడంతోనే ఈ వివాదం రచ్చకెక్కిందంటున్నారు.

## పార్టీ నిర్మాణంపై ఫోకస్

విజయవాడ, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గత పాలనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నంలో పడ్డారు. పార్టీ నిర్మాణం పై ఆయన ఫోకస్ పెట్టినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది. గత ఎన్నికలలో ఓటమి పాలయి పదకొండు సీట్లకు పరిమితమయిన నాటి నుంచి జగన్ నోట కార్యకర్తల మాట పదే పదే వినిపిస్తుంది. ఒకరకంగా జగన్‌కు జ్ఞానోదయం అయింది. నియోజకవర్గాల వారీగా నేతలు అనుసరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్న జగన్ త్వరలోనే నియోజకవర్గానికి కార్యకర్తలతో కమిటీలు వేయాలని నిర్ణయించారని తెలిసింది. కార్యకర్తలకు ఇక ఐడి కార్డు, ఇన్స్యూరెన్స్ కల్పించనున్నారు. కార్యకర్తల్లో ఉన్న నిరాశను పారదోలాలంటే కార్యకర్తలను దగ్గరకు తీసుకునే ప్రయత్నాన్ని మొదలు పెట్టారన్నారు.వైఎస్ జగన్ ఎప్పుడూ తన బొమ్మతోనే గెలవాలని భావిస్తుంటారు. తన వల్లనే అధికారంలోకి రావాలని కోరుకుంటారు. 2019 ఎన్నికలలో పాదయాత్రతో అది జరిగినా, 2024 ఎన్నికల్లోనూ అదే మైండ్ సెట్ తో వెళ్లడంతో దారుణ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా కార్యకర్తల సమాశాలను జరిపింది లేదు. ప్లీనరీ ఏదో ఒకసారి తప్పించి అసలు నిర్వహించలేదు. క్యాడర్ తో కలవడం, వారితో కలసి భోం చేయడం వంటి పనులకు దూరంగా ఉన్నారు. టీడీపీ మహానాడు నిర్వహించేది కార్కకర్తల్లో ఉత్సాహం నింపడానికే. జెండా పట్టుకునే వారికి కనీసం ఏడాదికి ఒకసారి అయినా పలకరించాలన్న ధ్యాసను జగన్ మర్చిపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడే వారు లేకపోయారుఇక అధికారంలో ఉన్న ఐదేళ్లు పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటమి తర్వాత గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితి అర్థమయింది. నేతలు బయటకు రావడం లేదు. ధైర్యంగా వచ్చే కార్యకర్తలు సయితం నిర్లక్ష్యానికి గురి కావడంతో దూరంగా ఉన్నారు. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకున్న జగన్ ఇక కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. పోలింగ్ బూత్ లను కార్యకర్తలతోనే నియమించాలని నిర్ణయించారు. వారికి అన్ని రకాల సదుపాయాలను పార్టీ పరంగా కల్పించాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఇక మరొకవైపు అభ్యర్థుల ఎంపికపై కూడా టీడీపీ తరహాలోనే తన నిర్ణయం కాకుండా కార్యకర్తలు, ఐవీఆర్ఎస్ ద్వారా జనాభిప్రాయాన్ని తీసుకోవాలని జగన్ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద జగన్ కార్యకర్తలకు చేరువయ్యే ప్రయత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయన్నది మాత్రం కాలమే సమాధానం చెబుతుంది.

## రాయలసీమకు మహర్దశ

కర్నూలు, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్‌లో మరో పోర్టుకు సంబంధించి లైన్ క్లియర్ అయ్యింది. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న దుగరాజుపట్నం పోర్టుకు సంబంధించిన భూసేకరణకు మార్గం సుగమం అయ్యింది. మొత్తం 2,170.70 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో ఇబ్బందులు తొలగిపోయాయి. ఇప్పటికే ఫీజుబులిటీ రిపోర్ట్ కూడా కేంద్రం దగ్గరకు వెళ్లింది. త్వరలోనే పోర్టుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పోర్టులపై ఫోకస్ పెట్టింది. కొన్ని ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉండగా.. మరికొన్ని భూసేకరణ దశలో ఉన్నాయి. తాజాగా మరో కొత్త పోర్టుకు సంబంధించి అప్డేట్ వచ్చింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, నేషనల్ మెగా నౌకానిర్మాణ క్లస్టర్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పోర్టుకు సంబంధించిన టెక్నికల్ ఫీజిబులిటీ నివేదికను రైట్స్ అనే సంస్థ సిద్ధం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్రం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించిందని.. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందంటున్నారు. దుగరాజపట్నం పోర్టుకు సంబంధించి అవసరమైన టెక్నికల్ సహకారాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ అందిస్తుందని చెబుతున్నారు.కేంద్రం సహకారంతో ఈ ప్రాజెక్టును దశలవారీగా అభివృద్ధి చేస్తారు. కేంద్రం బడ్జెట్‌లో మారిటైంకు సంబంధించి బడ్జెట్‌లో రూ.1,765 కోట్లు కేటాయించగా.. వీటి నుంచి ఎక్కువ వాటా దుగరాజపట్నం ప్రాజెక్టుకు వస్తుంది అంటున్నారు. దుగరాజపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు- షిప్ బిల్డింగ్ క్లస్టర్ కోసం భూముల్ని సేకరించనున్నారు. దీని కోసం 2,170.70 ఎకరాల భూమి కావాలని ఇటీవల నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా తిరుపతి జిల్లాలో 1,995.04 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 175.66 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది.తిరుపతి జిల్లాలోని వలమేడులో అత్యధికంగా 724 ఎకరాలు, ఆ తర్వాత వగ్రురులో 529 ఎకరాలు, పామంజిలో 489 ఎకరాలు, పాతేటిపాలెంలో 251 ఎకరాలు సేరించాలని భావిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో కోట మండలంలోని పుచ్చలపల్లిలో 129 ఎకరాలు, కొత్తపట్నంలో 46 ఎకరాలు సేకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.544.30 కోట్లను కేటాయించింది. ఈ ప్రాజెక్టకు సంబంధించి త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయంటున్నారు.రాష్ట్ర విభజన సమయంలో చట్టం ప్రకారం పోర్టుకు అవసరమైన నిధులు కేంద్రం నుంచి సమకూర్చాల్సి ఉంటుంది. ఈ మేరకు దుగరాజపట్నం పోర్టు ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు రూ.30వేల కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే.. ప్రతి ఏటా ఏకంగా 5లక్షల టన్నుల సరకు రవాణా చేయొచ్చు.. పోర్టుతో పాటుగా షిప్‌యార్డు, నౌకానిర్మాణంతో పాటుగా మరమ్మతుల వ్యవస్థ కూడా చేయొచ్చు. ఈ ప్రాజెక్టును మారిటైం బోర్డు, వీపీఏ (విశాఖపట్నం పోర్టు అథారిటీ) కలిసి అభివృద్ధి చేస్తాయి. వాస్తవానికి దుగరాజుపట్నం పోర్టు ప్రతిపాదనలు ఎన్నో ఏళ్లుగా ఉంది.. కానీ పేపర్ల వరకే పరిమితం అయ్యింది. ఇప్పుడు కేంద్రం సహకారంతో ఏపీ ప్రభుత్వం భూసేకరణ దిశగా అడుగులు వేస్తోంది.

## డ్వాక్రా మహిళల ఆందోళన

పల్నాడు ,నరసరావుపేట స్టేడియం ఎదుట డ్వాక్రా మహిళలు ఆందోళనకు దిగారు. నరసరావుపేటకి చెందిన ఆర్ పి చల్లా కొటేశ్వరి మోసం చేసిందని చెబుతున్నారు. తమకు చెప్పకుండా తమ బ్యాంకు ఖాతాలో ఉన్న 32 లక్షల పొదుపు సొమ్మును డ్రా చేసిందని మహిళలు ఆరోపణ. పోలీసులు,బ్యాంకు

అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు.మొత్తం 120 మంది డ్వాక్రా మహిళలు కట్టిన డబ్బులు సొంతానికి కోటేశ్వరి వాడుకుంది. ఇప్పుడు డబ్బులు చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని డ్వాక్రా బాధితులు చెబుతున్నారు. న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళలు ఆందోళనతో సత్తెనపల్లి నుంచి నరసరావుపేటకి కొద్దిసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి.

## అమరావతి ఓఆర్ఆర్ 250 అడుగులు...

అమరావతి, ఫిబ్రవరి 5, ఏపీ రాజధాని అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసి భూమిని సేకరిస్తున్నారు.ఈ క్రమంలో ఓఆర్ఆర్ భూసేకరణ 140 మీటర్ల వెడల్పు బదులు 250 మీటర్ల వెడల్పు కోసం చేపడుతున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు ఆందోళన వ్యక్తం చేయగా.. అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆందోళన అవసరం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని జిల్లాలు కనెక్ట్ చేసేలా ఔటర్ రింగ్ రోడ్డు రాబోతోంది. అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి భూసేరణ ప్రక్రియ కూడా చేపట్టారు. గుంటూరు, పల్నాడుతో పాటుగా ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూసేకరణ చేపట్టారు. అయితే ఓఆర్ఆర్‌ను 140 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారని ప్రతిపాదించారు. అయితే అమరావతి ఔటర్‌కు సంబంధించిన గెజిట్‌లో మాత్రం 250 మీటర్లుగా పేర్కొన్నారట. దీంతో రైతులు అధికారుల్ని అడిగి క్లారిటీ తీసుకుంటున్నారట.. 250 మీటర్లు ముందు జాగ్రత్త మాత్రమేనని.. ఓఆర్ఆర్‌ను మాత్రం 140 మీటర్ల వెడల్పుతోనే నిర్మిస్తామని అధికారులు చెబుతున్నారట.మామూలుగా అధికారులకు 3ఏ నోటిషికేషన్ ప్రక్రియ పూర్తి చేయకుండా భూమి సర్వేకు హక్కు ఉండదు అంటున్నారు. అప్పుడు కొలతలు తీసి హద్దులు వేయలేరని.. జీపీఎస్‌పై ఆధారపడాలి అంటున్నారు. జీపీఎస్‌ను 140 మీటర్ల వెడల్పు ప్రామాణికంగా తీసుకుని హద్దులు నిర్ణయిస్తే.. కొన్ని చోట్ల 5 నుంచి 10 మీటర్లు తేడా వస్తుంది అంటున్నారు. అదే జరిగితే ఈ ప్రక్రియ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని.. ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందంటున్నారు. అందుకే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గెజిట్ నోటిఫికేషన్‌లో 250 మీటర్లుగా పేర్కొన్నారట. భూసేకరణకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత సర్వే పూర్తి చేసిన అనంతరం 140 మీటర్లకే కొలత వేసి సరిహద్దులు వేస్తారు. ఆ మేరకు మాత్రమే భూమిని కూడా తీసుకుంటారు.. ఈ అంశాలను తుది నోటిఫికేషన్‌లో పొందుపరుస్తారని చెబుతున్నారు.

శ్రీచక్ర

శుక్రవారం ఫిబ్రవరి 06 2026

# దశ మూలాలు కలిగిన ఈ ఆయుర్వేద ఔషధం మీ శరీరానికి ఎలాంటి అద్భుతాలు చేస్తుందో తెలుసా?



శమూల, పది ఎండిన మూలాల మిశ్రమం, వివిధ ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగించే పురాతన ఆయుర్వేద సూత్రం. రూట్ మిశ్రమం చాలా సంవత్సరాలుగా ఆయుర్వేదంలో ఉపయోగించిన పది వేర్వేరు మొక్కలను కలిగి ఉంటుంది. నరాలు, ఎముకలు, కండరాలు మరియు కీళ్లకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు, ఆయుర్వేద సూత్రీకరణలో శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ మరియు అనాల్జేసిక్ లక్షణాలు ఉన్నాయి.అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగించే చాలా సాధారణ పాలీహెర్బల్ కలయిక, దశమూలాను రక్తహీనత చికిత్సలో ఉపయోగిస్తారు. డెలివరీ తర్వాత తల్లి సంరక్షణ, జలుబు, దగ్గు, జీర్ణ రుగ్మతలు మొదలైనవి. ఇతర ఆయుర్వేద మందులతో కలిపి వాడటమే కాకుండా, ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి మీ మస్క్యులోస్కెలెటల్ వ్యవస్థకు సంబంధించిన ఇన్ఫ్లమేటరీ వ్యాధులు మరియు బాధాకరమైన రుగ్మతలకు చికిత్స చేయడానికి దశమూలను ఉపయోగించవచ్చు. ఈ వ్యాసంలో దశముల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు.మైగ్రేన్‌లను తగ్గిస్తుందికొన్ని అధ్యయనాల ప్రకారం, మైగ్రేన్ దాడుల నుండి ఉపశమనం అందించడానికి దసములా సహాయపడుతుందని నొక్కి చెప్పబడింది. మూలాల మిశ్రమం అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. మైగ్రేన్ తలనొప్పి వల్ల వచ్చే నొప్పిని తగ్గించడంలో ఇది పనిచేస్తుంది.దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా? దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా?శ్వాసకోశ సమస్యలను నివారిస్తుందిదశములా శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి మరియు తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఛాతీ మరియు శ్వాసకోశ వాపును తగ్గించడం ద్వారా సహాయపడుతుంది. ఇది ఆస్తమా మరియు కోరింత దగ్గును నివారిస్తుంది. నెయ్యితో దశమూలాన్ని తీసుకోవడం శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.మీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిమీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిజీర్ణక్రియను సులభతరం చేస్తుందివివిధ జీర్ణ సమస్యలు మరియు గ్యాస్ ఏర్పడటానికి దశమూల ఒక అద్భుతమైన నివారణ. ఆయుర్వేద ఔషధం మీ ప్రేగులను ఉపశమనానికి మరియు ఉపశమనానికి సహాయపడుతుంది. దశములలోని పాతాళ మలబద్ధకం మరియు జీర్ణక్రియను ఉత్తేజపరిచేది మరియు శరీరంలో చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుంది. కాంపారి జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?జ్వరానికి చికిత్స చేస్తుందిఇది యాంటిపైరేటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. పది మూలాల ఆయుర్వేద సమ్మేళనం మితమైన మరియు అధిక జ్వరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. అగ్నిమంత, కంబారి మరియు బిల్వ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.గౌట్ ను దూరం చేస్తుందిగౌట్ ను దూరం చేస్తుందిగౌట్ వల్ల కలిగే మంట మరియు నొప్పికి ఇది అద్భుతమైన నివారణ. దసములా అనాల్జేసిక్ లేదా పెయిన్ కిల్లింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది గౌట్ మరియు రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సకు యాంటీ-రుమాటిక్ మరియు యాంటీ-రుమాటిక్ లక్షణాలను కలిగి ఉంది.మూత్ర ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందిఆయుర్వేదం ప్రకారం, దశములా వద దోషాన్ని తగ్గించడంలో మరియు దాని తీవ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెద్దప్రేగు, మూత్రాశయం, కటి మరియు మూత్రపిండాలు వంటి రుమాటిక్ ప్రాంతాల పనితీరును మెరుగుపరచడం ద్వారా, ఆయుర్వేద ఔషధం మూత్ర ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు మూత్రపిండాల నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుందిశారీరక బలం మరియు రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో దశమూలాలు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయుర్వేద అభ్యాసకులు అభిప్రాయపడుతున్నారు. ప్రసవం తర్వాత కొత్త తల్లులకు ఇది సిఫార్సు చేయడానికి ఇది ప్రధాన కారణాలలో ఒకటి.ఇతర ఆరోగ్య ప్రయోజనాలుపైన పేర్కొన్న ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, అజీర్ణం, రుచి కోల్పోవడం, ఫిస్టులా, కామెర్లు, వాంతులు, రక్తహీనత, కాలేయ వ్యాధులు, మూలవ్యాధి, మూత్ర నాళాల పరిస్థితులు, చర్మ వ్యాధులు మరియు దగ్గు చికిత్సకు తాసములా ఉపయోగించబడుతుంది. సాధారణ ఆరోగ్య టానిక్‌గా ఉపయోగించబడుతుంది. గర్భం మరియు గర్భంతో సమస్యలు ఉన్న మహిళలకు దశముల సిఫార్సు చేయబడింది. ఇది జీర్ణక్రియ, కార్మినేటివ్, యాంటీ ఫ్లాట్యులెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు అనాల్జేసిక్ లక్షణాల కారణంగా ఆయుర్వేద వైద్యంలో కూడా ఉపయోగించబడుతుంది. కొన్ని అధ్యయనాలు తాసములా పీరియడ్స్, కండరాల తిమ్మిరి మరియు నడుము నొప్పిని నియంత్రించడానికి ఉపయోగించవచ్చని చూపిస్తున్నాయి.దసముల సైడ్ ఎఫెక్ట్స్బర్నింగ్ సంచలనంకడుపు సమస్యలుహేమోరాయిడ్స్మలబద్ధకంమధుమేహ వ్యాధిగ్రస్తులు తాసములను తీసుకోకూడదు, ఎందుకంటే ఇది మంట, కళ్ళ మంటలు మరియు వేడి ఫ్లష్‌లను కలిగిస్తుంది.అల్లోపతి మందులతో తీసుకోవడం మానుకోండి.గమనిక: మీ రోజువారీ ఆహారంలో ఆయుర్వేద ఔషధాన్ని చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# నవయవ్వనం కావాలంటే ఎండుద్రాక్ష తినాల్సిందే!

ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మంచి పోషకాలు ఉన్న ఆహార పదార్థాల్లో ఎండు ద్రాక్షలు ఒకటి. ఎండు ద్రాక్షల్లో అధిక స్థాయిల్లో ఐరన్ ఉంటుంది. ఆహార పదార్థాల్లో ముఖ్యంగా స్వీట్లలో వీటి వాడకం ఎక్కువగా ఉంటుంది. ఎండు ద్రాక్షలు కేవలం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రధాయినిగా కూడా వాడతారు. ఎండుద్రాక్షలు రోజంతా త్వరగా మరియు సరళమైన చిరుతిండిని తయారు చేస్తాయి. ప్రజలు వాటిని పెరుగు లేదా తృణధాన్యాల కోసం అగ్రగామిగా ఉపయోగించవచ్చు. వాటిని కాల్చిన వస్తువులు, ట్రయిల్ మిక్స్ మరియు గ్రానోలా వంటి అనేక ఇతర ఉత్పత్తులలో కూడా చేర్చవచ్చు.ఎండుద్రాక్ష వల్ల లాభాలు:జీర్ణక్రియలో సహాయం:ఎండుద్రాక్ష జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్షలో ఉపయోగకరమైన కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని మలానికి అందిస్తాయి మరియు పేగుల ద్వారా సులభంగా వెళ్ళడానికి సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు క్రమబద్ధతను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.రక్తహీనతను నివారిస్తాయి:రక్తహీనతను నివారించడంలో ఎండుద్రాక్ష ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి మరియు శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి అవసరమైన ఐరన్, కాపర్ మరియు విటమిన్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి.ఎసిడిటీని నివారిస్తుంది:ఎండుద్రాక్షలో ఐరన్, కాపర్, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి ప్రయోజనకరమైన ఖనిజాలు గణనీయమైన మొత్తంలో ఉంటాయి. ఇవి జూఊ స్కేల్‌లోని ఆల్కలీన్ లేదా ప్రాథమిక ఖనిజాలు మరియు కడుపులో ఆమ్లత స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.గుండె జబ్బుల ప్రమాద కారకాలు తగ్గిస్తాయి:ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తినడం వల్ల ఇతర స్నాక్స్‌తో పోల్చినప్పుడు రక్తపోటు రేటు వంటి హృదయనాళ ప్రమాద కారకాలను తగ్గించవచ్చు. ఎందుకంటే ఎండుద్రాక్ష తక్కువ సోడియం ఆహారం, ఇందులో పొటాషియం యొక్క మంచి మూలం కూడా ఉంటుంది. ఇది రక్త నాళాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది.క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది:ఎండుద్రాక్ష యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలకు కూడా మంచి మూలం. ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు చాలా అవసరం. ఎందుకంటే అవి శరీరాన్ని ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించగలవు. ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ అనేక రకాల క్యాన్సర్, కణితి పెరుగుదల మరియు వృద్ధాప్యంలో ప్రమాద కారకాలు.కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది:ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు కళ్లలోని కణాలను ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి కాపాడతాయి. ఇది వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత మరియు కంటిశుక్లం వంటి కంటి రుగ్మతల నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడుతుంది.చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వృద్ధాప్య కణాల నుండి నష్టాన్ని నిరోధించవచ్చు. ఎండుద్రాక్షలో విటమిన్ సి, సెలీనియం మరియు జింక్ వంటి విలువైన పోషకాలు కూడా ఉన్నాయి. ఈ పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్ల కలయిక మంచి చర్మ ఆరోగ్యాన్ని సృష్టించడంపై దృష్టి సారించే ఆహారంలో సహాయకరంగా ఉండవచ్చు.రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది:స్నాక్స్ తినడంతో పోలిస్తే, క్రమం తప్పకుండా ఎండుద్రాక్ష తినడం ఒక వ్యక్తి యొక్క రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. తాజా పండ్ల కంటే ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో చక్కెరలు ఉన్నప్పటికీ, ప్రాసెస్ చేసిన స్నాక్స్‌తో పోలిస్తే ఎండుద్రాక్ష తీసుకోవడం హిమోగ్లోబిన్ జీ1ఇ తగ్గుతుంది. ఇది రక్తంలో చక్కెర నిర్వహణకు గుర్తుగా ఉంటుంది.ఎండుద్రాక్ష తినడం వల్ల ప్రమాదాలు ఉన్నాయా?ఎండుద్రాక్షలతో చాలా లాభాలు ఉన్నప్పటికీ.. వాటిని తక్కువ మొత్తంలో మాత్రమే తినాలి. అతి ఎందులోనూ పనికి రాదన్నది గుర్తుంచుకోవాలి. ఎండుద్రాక్ష సాధారణంగా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, కొన్ని సార్లు ఎండుద్రాక్ష ఉత్తమ చిరుతిండిగా ఉండకపోవచ్చు. కేలరీలను తగ్గించుకోవాలని చూస్తున్న వ్యక్తులు అధిక మొత్తంలో ఎండుద్రాక్ష తినకపోవడం మంచిదని వైద్యులు సూచిస్తారు. ఒంట్లో ఉండే ఎక్కువ మొత్తంలోని ఫైబర్ తిమ్మిరి, గ్యాస్ మరియు ఉబ్బరం వంటి జీర్ణశయాంతర కలత కలిగించవచ్చు. కొంతమందికి అతిసారం కూడా రావచ్చు. అయినప్పటికీ, ఇది అధిక మొత్తంలో ఫైబర్ కలిగి లేనందున, ఇది గణనీయమైన మొత్తంలో ఎండుద్రాక్షలను తినడం వల్ల మాత్రమే ఫలితాన్నిస్తుందని గమనించడం ముఖ్యం.ఎండుద్రాక్ష యొక్క పోషణకేలరీలు – 129ప్రోటీన్ – 1.42 గ్రాకొవ్వులు – 0.11 గ్రాకార్బోహైడ్రేట్లు – 34.11 గ్రాచక్కెరలు – 28.03 గ్రాడైటరీ ఫైబర్ – 1.9 గ్రావిటమిన్ సి – 1 మిల్లీగ్రాము (మి.గ్రా)కాల్షియం – 27 మి.గ్రాఐరన్ – 0.77 మి.గ్రామెగ్నీషియం – 15 మి.గ్రాపొటాషియం – 320 మి.గ్రాఫాస్ఫరస్ – 42 మి.గ్రాసోడియం – 11 మి.గ్రాఇతర డ్రై ఫ్రూట్స్ తో పోలిస్తే ఎండుద్రాక్షలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు, మరియు ఫినాల్ కంటెంట్ ఉంటుంది. ప్రత్యేకించి, ఎండుద్రాక్షలు ఫ్లేవనాల్ గ్లైకోసైడ్‌లు మరియు ఫినోలిక్ యాసిడ్‌లు అని పిలువబడే యాంటీఆక్సిడెంట్‌లకు మంచి మూలం. మరియు వాటి ాఖీంఅ విలువ సుమారు 3,400. ాఖీంఅ అంటే ఆక్సిజన్ రాడికల్ శోషణ సామర్థ్యం మరియు ఆహారం యొక్క యాంటీఆక్సిడెంట్ విలువను ప్రతిబింబిస్తుంది.సొంతంగా ఎండుద్రాక్షను తయారు చేస్కోవచ్చా?ద్రాక్ష నుండి తేమను తొలగించడమే ఎండుద్రాక్ష. ప్రామాణిక ఎండుద్రాక్షలు సాధారణంగా విత్తన రహిత ద్రాక్షతో తయారు చేస్తారు.



# ఈ కూరగాయలు సహజంగా మీ రక్తంలో చక్కెరను తగ్గించగలవని మీకు తెలుసా?

నేడు ప్రపంచవ్యాప్తంగా చిన్నపిల్లల నుంచి యువకుల వరకు అందరినీ వేధించే వ్యాధిగా మధుమేహం మారిపోయింది. భారతదేశంలో మధుమేహంతో బాధపడే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. రక్తంలో చక్కెరను నియంత్రించే ప్రయాణంలో ఆహారం చాలా ముఖ్యమైన భాగం.రక్తంలో చక్కెరను నిర్ణయించడంలో బరువు, జన్యుశాస్త్రం, ఒత్తిడి మరియు కార్యాచరణ వంటి ఇతర అంశాలు పాత్ర పోషిస్తుండగా, కఠినమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం రక్తంలో చక్కెరను నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని కూరగాయలలో సహజసిద్ధమైన రక్తంలో చక్కెర నియంత్రణ గుణాలు ఉంటాయి. ఈ పోస్ట్‌లో, ఏ కూరగాయలు సహజంగా చక్కెరను నియంత్రించవచ్చో చూద్దాం.గుమ్మడికాయఇరాన్ మరియు మెక్సికో వంటి దేశాలలో, గుమ్మడికాయ మరియు దాని గింజలు మధుమేహానికి సాంప్రదాయ ఔషధంగా ఉపయోగిస్తారు. గుమ్మడికాయ మరియు దాని గింజలు ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున రక్తంలో చక్కెరను నియంత్రించడంలో మంచివి. ఇటీవలి అధ్యయనం ప్రకారం, గుమ్మడికాయ పొడులు మరియు పదార్థాలు జంతువులు మరియు మానవులలో రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా తగ్గిస్తాయి.మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?బ్రోకలీబ్రోకలీలో సల్ఫోరాఫేన్ అనే మొక్క సమ్మేళనం ఉంటుంది, ఇది నమలడం లేదా తరిగినప్పుడు ఏర్పడుతుంది. ఈ సమ్మేళనం రక్తంలో చక్కెరను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సల్ఫోరాఫేన్‌లో పుష్కలంగా ఉన్న బ్రోకలీ గణనీయమైన యాంటీ-డయాబెటిక్ ప్రభావాలను కలిగి ఉందని పోషకాలపై ప్రచురించిన పరిశోధన చూపిస్తుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది, ఆక్సీకరణ ఒత్తిడిని ప్రేరేపిస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. మీ బ్లడ్ షుగర్ లెవెల్ అదుపులో ఉండాలంటే ఈ ఒక్కటి తినండి చాలు...!మీ బ్లడ్ షుగర్ లెవెల్ అదుపులో ఉండాలంటే ఈ ఒక్కటి తినండి చాలు...!బెండకాయబెండకాయఉసిరిలో రక్తంలో చక్కెరను తగ్గించే ఫ్లేవనాయిడ్లు మరియు పాలీశాకరైడ్స్ వంటి సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. టర్కీ వంటి దేశాల్లో మెంతి గింజలను మధుమేహ చికిత్సకు ఉపయోగిస్తారు. ఉసిరి సమ్మేళనాలతో లోడ్ చేయబడింది, ఇవి బలమైన యాంటీ-డయాబెటిక్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను విజయవంతంగా తగ్గించగలవు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యం మెరుగుపడాలంటే ఈ పండ్లు తినాల్సిందే.. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యం మెరుగుపడాలంటే ఈ పండ్లు తినాల్సిందే..పాలకూరబచ్చలికూరలో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి, ఒక కప్పు బచ్చలికూరలో 5 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. బచ్చలికూరలో కాల్షియం, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవన్నీ రక్తపోటు స్థాయిలను తగ్గిస్తాయి మరియు రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడే ఫైబర్ యొక్క మంచి మూలం. ఫైబర్, ప్రోటీన్ మరియు మినరల్స్ అనే మూడు అద్భుతమైన భాగాలు ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి మరియు శరీరానికి మరింత పోషణను అందించడంలో సహాయపడతాయి.వెల్లుల్లిరక్తంలో చక్కెరను నియంత్రించే శక్తి వెల్లుల్లికి ఉంది. వెల్లుల్లి తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తగ్గుతుందని నివేదికలు చూపిస్తున్నాయి, అంటే మీరు తిననప్పుడు మీ రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఉల్లిపాయలు రక్తంలో చక్కెర స్థాయిలను సానుకూలంగా ప్రభావితం చేస్తాయని ఇలాంటి అధ్యయనాలు సూచిస్తున్నాయి. వెల్లుల్లిలో కార్బోహైడ్రేట్లు ఉండవు మరియు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు కాబట్టి రక్తంలో చక్కెరను నియంత్రించడానికి వెల్లుల్లి ఒక అద్భుతమైన ఆహారం.కాలీఫ్లవర్ క్యాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు గ్లైసెమిక్ ఇండెక్స్ పరంగా మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ కూరగాయలు తరచుగా గుండె-ఆరోగ్యకరమైన మరియు క్యాన్సర్ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, చాలా మందికి వారి మధుమేహ నిర్వహణ సామర్థ్యం గురించి తెలియదు. దీని ప్రత్యేకమైన ఫైటోన్యూట్రియెంట్ల కలయిక చాలా ఆరోగ్యకరమైనది మరియు శరీరానికి బాగా శోషించబడుతుంది.కొబ్బరికొబ్బరిలో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, కానీ మితంగా ఉంటే, ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలకు పెద్ద ముప్పును కలిగించదు. వివిధ రకాల వంటకాలకు రుచిని జోడించడానికి కొబ్బరికాయలను ఉపయోగిస్తారు.



# చర్మంపై నిమ్మరసం వాడుతున్నారా..? ముందు ఇది తెలుసుకోండి

మొటిమలపై కొద్దిగా నిమ్మరసం రాస్తే అది పొడిబారిపోతుందని, నిమ్మకాయతో ముఖాన్ని రుద్దితే చర్మం కాంతివంతంగా మారుతుందని చాలా మంది చెప్పడం ప్రతి ఒక్కరూ వినే ఉంటారు. ఇన్ని ఉపయోగాలు ఉన్న తరచూ వాడాలని ప్రతి ఒక్కరూ అనుకుని ఉంటారు కదా. కాస్త ఆగండి.నిమ్మకాయ మంచిదే కానీ..ప్రకృతి శక్తివంతమైనది. తినడానికి లేదా త్రాగడానికి సరి అయిన పదార్థాలు మీ చర్మంపై నేరుగా ఉంచడం ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండకపోవచ్చు. బ్లాగ్‌లలో, ఇన్‌స్టాగ్రామ్, పింటెరెస్ట్ పోస్ట్‌లు, యూట్యూబ్ వీడియోల్లో చాలా పోస్టులు చూసే ఉంటారు. ముడతల నుండి తెల్లటి మచ్చల వరకు సూర్యరశ్మి నుండి మరిన్ని సమస్యలకు నిమ్మరసాన్ని ఉపయోగించమని చెప్పడం చూసే ఉంటారు. విటమిన్ సి చర్మ సంరక్షణ ఉత్పత్తులలో చాలా ముఖ్యమైనది. నిమ్మ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలా సోషల్ మీడియా వేదికల్లో నిమ్మకాయ, నిమ్మ రసాల ఉపయోగాల గురించి చదివినప్పుడు వాటిని అమలు చేసేటప్పుడు మాత్రం జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి.నిమ్మరసంలో అమేజింగ్ బ్యూటీ ట్రిక్స్ అండ్ టిప్స్ నిమ్మరసంలో అమేజింగ్ బ్యూటీ ట్రిక్స్ అండ్ టిప్స్చర్మ సౌందర్యానికి నిమ్మకాయలు ఎందుకు వాడుతున్నారు?నిమ్మరసం ఆల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్‌తో సహా మీ చర్మానికి గొప్పగా అనిపించే కొన్ని లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది నిస్తేజమైన చర్మ కణాలను తొలగించి కొత్త వాటిని ఉత్పత్తి చేస్తుంది. ఇది ఒక రకమైన ఎక్స్ ఫోలియెంట్ గా పని చేస్తుంది.నిమ్మకాయల ఉపయోగాలు:× చనిపోయిన చర్మ కణాల చేరికను విచ్ఛిన్నం చేయడం ద్వారా బ్లాక్ హెడ్స్ ఏర్పడకుండా తగ్గించడంలో సహాయపడుతుంది. వాపు, ఆయిల్ ఉత్పత్తిని తగ్గించడం ద్వారా మొటిమలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.మచ్చలను తగ్గించడంలోనూ ఉపయోగకరంగా ఉంటుంది.వారికి హాని చేస్తుందినిమ్మరసం వాడటం వల్ల చర్మం చికాకుగా ఉంటుంది. అయితే అత్యంత సాధారణంగా కనిపించే ప్రతి చర్య. ఇది తేలికపాటిది కావచ్చు. కానీ సున్నితమైన చర్మం ఉన్నవారికి కూడా ఇది తీవ్రంగా ఉంటుంది. నిమ్మరసం 2జూఊ వద్ద చాలా ఆమ్లంగా ఉంటుంది కాబట్టి, ఇది మీ చర్మానికి శాశ్వత నష్టం కలిగిస్తుంది. ఇది మీ యాసిడ్ మాంటిల్ యొక్క సహజ జూఊని మార్చగలదు. ఇది చర్మపు చికాకు, హైపర్ పిగ్మెంటేషన్ కు సున్నితత్వాన్ని కలిగిస్తుంది.సహజ సిద్ధంగా ఉన్నది ఏదైనా.. దాని హాని జరగదని ఏమీ లేదు. సిట్రస్ జ్యూస్ చర్మానికి రాసుకుని ఆరు బయట సూర్య కిరణాలు పడే చోటుకు వెళ్తే.. చర్మం కాలిపోతుంది. దానిని ఫైటోఫోటోడెర్మాటిటిస్ అని అంటారు. మీరు బీచ్‌లో మార్గరీటాస్ (లేదా లైమ్ చీలికలతో కూడిన బీర్) తాగడం వల్ల దీనిని మార్గరీటా బర్న్ అని పిలుస్తారు. అందుకే విటమిన్ సి సీరమ్‌పై లేబుల్‌ని చదవండి. ఉపయోగం తర్వాత తప్పనిసరి అని ఇది ఎల్లప్పుడూ మీకు గుర్తు చేస్తుంది.నిమ్మరసం గాఢతను తగ్గించడం వల్ల దాని ద్వారా కలిగే ప్రమాదాన్ని కొంత తగ్గించవచ్చు. కానీ ఇది ఇప్పటికీ పెద్ద సమస్యలను కలిగిస్తుంది. నిమ్మరసం, ఆల్కహాల్ మరియు గ్లిజరిన్‌తో తయారు చేసిన ఇంట్లో తయారు చేసిన టోనర్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఈ టోనర్ వల్ల కెమికల్ ల్యూకోడెర్మా వస్తుంది. నిమ్మరసంతో సహా – కొన్ని రసాయన సమ్మేళనాలకు పదేపదే బహిర్గతం కావడం వల్ల వచ్చే తెల్లని మచ్చలు జీవితాంతం ఉంటాయి.నిమ్మరసాన్ని సురక్షితంగా ఎలా ఉపయోగించాలి? నిమ్మరసాన్ని వాడే ముందు మోచేతులపై కొద్దిగా రాసుకుని చూడండి. తర్వాత ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేదని నిర్ధారించుకున్న తర్వాత నిమ్మరసాన్ని ముఖానికి పెట్టుకోండి.× మీ ముఖం మీద అప్లై చేసే ముందు నిమ్మరసాన్ని రోజ్ వాటర్ లేదా తేనెతో పాటు కలపండి. ఇలా నీళ్లు, తేనె కలపడం వల్ల నిమ్మరసం గాఢత తగ్గుతుంది. కానీ అప్పటికి కూడా దాని సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసే ముందు మోచేతులపై రాసుకుని, ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాత ముఖానికి పెట్టుకోవచ్చు.× మీరు విటమిన్ సి ను ఏదైనా రూపంలో చర్మంపై అప్లై చేసుకున్న తర్వాత ాఖఈ తప్పనిసరి అని గుర్తుంచుకోండి.



# స్పోర్ట్స్ న్యూస్

## శిక్ష తప్పించుకోవడానికి పాక్ కొత్త ప్లాన్.. తిప్పికొట్టేందుకు బీసీసీఐ రెడీ!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ మ్యాచ్ ఆడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)ని ఇప్పటికే ఐసీసీ హెచ్చరించింది. భారీ జరిమానాతో పాటు ఆంక్షలు విధిస్తామని పరోక్షంగా మందలించింది.అయితే ఈ ఆంక్షలను తప్పించుకునేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఒక కొత్త చట్టపరమైన ఎత్తుగడకు సిద్ధమైంది. ఫోర్స్ ముజూర్ అనే నిబంధనను ఉపయోగించుకొని ఆంక్షలు తప్పించుకోవాలని పాకిస్థాన్ ప్రణాళికలు రచిస్తోంది.సాధారణంగా ఐసీసీ రూల్స్ ప్రకారం.. ఒక దేశం కావాలని మ్యాచ్ ఆడకపోతే భారీ జరిమానాలు, నిధుల నిలిపివేత వంటి కఠిన చర్యలు ఉంటాయి. అయితే, వీటి నుంచి తప్పించుకోవడానికి పీసీబీ



'ఫోర్స్ మజూర్' అనే నిబంధనను తెరపైకి తెస్తోంది. ఊహించని, తమ నియంత్రణలో లేని అసాధారణ పరిస్థితులు.. ఉదాహరణకు ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ నిషేధాలు ఎదురైనప్పుడు ఫోర్స్ మజూర్ ద్వారా ఒప్పంద బాధ్యతల నుంచి మినహాయింపు కోరవచ్చు.పాకిస్థాన్ వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. పాకిస్థాన్ చేస్తున్న ఈ వాదనలో పసలేదని భారత క్రికెట్ బోర్డు గట్టిగా వాదిస్తోంది. ఈ వ్యవహారంపై బీసీసీఐ అధికారి ఒకరు స్పందిస్తూ పాక్ ద్వంద్వ వైఖరిని ఎత్తిచూపారు.'టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో ఆడకూడదని పాక్ ప్రభుత్వం నిర్ణయించిన రోజునే.. పాక్ అండర్-19 జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడింది. ప్రభుత్వానికి నిజంగానే విధానపరమైన అభ్యంతరాలు ఉంటే.. ఆ మ్యాచ్ కూడా ఆడకుండా ఉండాలి కదా? ఒకచోట ఆడి, మరోచోట ఆడననడం కేవలం సాకులు చెప్పడమే.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాతో అన్నాడు.బీసీసీఐ తన వాదనలో మరో కీలక అంశాన్ని కూడా ప్రస్తావించింది. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా ఉన్నారు. అలాగే పాక్ ప్రధాని బోర్డు ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.'నిర్ణయాలు తీసుకునే వ్యక్తులు ప్రభుత్వంలో.. బోర్డులోనూ ఒక్కరే అయినప్పుడు.. ప్రభుత్వం అడ్డుకుంటోంది అనడం హాస్యాస్పదం'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఇస్లామాబాద్‌లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15 మ్యాచ్‌లో భారత్‌తో తలపడకూడదనే నిర్ణయంపై వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు.

## పాకిస్థాన్ ప్రాక్టీస్ మ్యాచ్ రద్దు.. భారత్‌తో ఆడాల్సిందే!


ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో ఐర్లాండ్‌తో పాకిస్థాన్ ఆడాల్సిన ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్ రద్దయ్యింది. వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండా ఈ మ్యాచ్ తుడిచిపెట్టుకుపోయింది. బుధవారం కొలంబో వేదికగా జరగాల్సిన ఈ వామప్ గేమ్‌లో వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో ఇరు జట్లు నిరాశగా వెనుదిరిగాయి.అయితే ఈ మ్యాచ్ రద్దవ్వడంతో పాకిస్థాన్ జట్టులో ఆందోళన నెలకొంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా వెల్లడించాడు. దాంతో పాకిస్థాన్ సూపర్ -8 చేరాలంటే మిగిలిన మూడు లీగ్ మ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎందుకంటే భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే.. పాకిస్థాన్ రెండు పాయింట్స్ కోల్పోతుంది. భారత్, నమీబియా, నెదర్లాండ్స్, అమెరికాతో పాకిస్థాన్ గ్రూప్-ఏలో ఉంది. టాప్-2లో నిలిచి జట్లు సూపర్-8లో చేరుతాయి. భారత్‌తో మ్యాచ్ బహిష్కరిస్తే పాకిస్థాన్ తదుపరి మూడు మ్యాచ్‌లకు మూడు గెలవాలి. అయితే శ్రీలంకలో వర్షాలు కురుస్తుండటం పాకిస్థాన్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. పాకిస్థాన్ తమ ప్రపంచకప్ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడనుంది. బీసీసీఐ, పీసీబీ చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు దేశాల తటస్థ వేదికగా తలపడుతున్న సంగతి తెలిసిందే.తాజాగా ఐర్లాండ్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ రద్దవ్వడంతో పాకిస్థాన్‌కు భయం పట్టుకుంది. భారత్‌తో మ్యాచ్ బహిష్కరించిన నేపథ్యంలో ఒక్క మ్యాచ్ వర్షంతో తుడుచుకుపెట్టుకుపోయినా.. టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు పాకిస్థాన్ ప్రధాని భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదని తెగేసి చెబుతున్నా.. యూటర్న్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి అయిన మొహ్సిన్ నఖ్వీ, ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్ సాధారణ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలనే తన నిర్ణయంపై యూ-టర్న్ తీసుకునే అవకాశం ఉందని ప్రముఖ వార్త సంస్థ పీటీఐ పేర్కొంది.



ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దె దించి, అక్కడ ఒక లౌకిక ప్రభుత్వం అధికారంలోకి వస్తే, పాకిస్థాన్ భారత్‌తో గ్రూప్ స్టేజ్ మ్యాచ్ ఆడేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలిపింది'నఖ్వీ ఒక క్రికెట్ నిర్వాహకుడి కంటే ఎక్కువగా రాజకీయ నాయకుడు. అతనికి జాతీయ జట్టు సంక్షేమం గురించి ఏమాత్రం పట్టింపు లేదు. దీని ద్వారా ఆయన కేవలం రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఫిబ్రవరి 12న ఎన్నికలు ముగిసిన తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం ఉంది.'అని పీటీఐ పేర్కొంది.

## నేనే ఓపెనర్ అని ఈ మ్యాచ్‌కు ముందే చెప్పారు: ఇషాన్ కిషన్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియాకు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. సౌతాఫ్రికాతో నవీ ముంబై వేదికగా బుధవారం జరిగిన ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 30 పరుగుల తేడాతో గెలుపొందింది. మరోసారి ఇషాన్ కిషన్(20 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 53)విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు.ఈ మ్యాచ్‌లో అతను ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో ఇషాన్ కిషన్‌కు ఓపెనర్‌గా ప్రమోషన్ దక్కగా.. సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలోనూ టీమిండియా ఇదే కాంబినేషన్‌ను కొనసాగించనుంది.అయితే ఈ వార్మప్ మ్యాచ్‌కు ముందే తాను ఓపెనింగ్ చేయబోతున్నట్లు టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. ఈ మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన ఇషాన్ కిషన్.. పిచ్, బౌన్స్‌ను నమ్మి షాట్లు ఆడానని తెలిపాడు.'ఈ వార్మప్ మ్యాచ్‌లో ఓపెనింగ్ చేయబోతున్నట్లు నాకు ఒక రోజు ముందే తెలిసింది. ప్రస్తుత క్షణంలో ఉండటం, బంతిని గమనిస్తూ అవసరమైన షాట్లు ఆడటం, సరైన మానసిక స్థితిని కలిగి ఉండటం, బంతిని నిశితంగా చూడటం నా బ్యాటింగ్ శైలి. నేను కేవలం వికెట్, బౌన్స్‌ను నమ్మి ఆడాను. ఈ వికెట్‌పై మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఆటను మెరుగుపర్చుకోవడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది.'అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(20 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తిలక్ వర్మ(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 45) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్(16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) తన జోరు కొనసాగించగా.. అక్షర్ పటేల్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35 నాటౌట్) దూకుడుగా ఆడాడు.అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 210 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఎయిడెన్ మార్క్రమ్(19 బందుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38), ర్యాన్ రికెల్టన్(21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), జాసన్ స్మిత్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35), ట్రిస్టన్ స్టబ్స్(21 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 45 నాటౌట్), మార్కో జాన్సెన్(16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) రాణించారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(2/32) రెండు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉన్నాడు.



## హర్షిత్ రాణా గాయపడ్డాడా?... టీమిండియాకు టెన్షన్



హైదరాబాద్: టి20 వరల్డ్ కప్ శనివారం ప్రారంభం కానుంది. వరల్డ్ ప్రారంభానికి రెండు రోజులు ఉండడంతో క్రికెట్ అభిమానులు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఆల్ రౌండర్ హర్షిత్ రాణా గాయపడడం అనేది టీమిండియాను కలవరపాటు గురి చేస్తోంది. బుధవారం దక్షిణాఫ్రికాతో టీమిండియా వార్మఫ్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో సఫారీలపై టీమిండియా గెలిచింది. హర్షిత్ ఒక ఓవర్ బౌలింగ్ లో 16 పరుగులు ఇచ్చాడు. అనంతరం అతడు మైదానం నుంచి బయటకు వచ్చాడు. అతడు ఇబ్బందిగా నడస్తున్నట్టు అనిపించింది. మోకాలు పట్టుకొని నడవడంతో అతడు గాయపడినట్టు తెలుస్తోంది. బౌలింగ్ చేసే సమయంలో రెండు సార్లు రన్‌అప్ చేసి ఆపేశాడు. అతడు పక్కగా గాయపడి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హర్షిత్ గాయపడితే టీమిండియాకు తలనొప్పిగా మారుతుంది. ఇప్పుడిప్పుడే తిలక్ వర్మ, అక్షర పటేల్ గాయాల నుంచి కొలుకొని జట్టులోకి వచ్చిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా గాయంపై ఇప్పటివరకు బిసిసిఐ ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు.


## పాక్ బాయ్‌కాట్.. తప్పంతా భారత్‌దే!




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో పాకిస్థాన్‌తో నెలకొన్న వివాదానికి ఇండియానే ప్రధాన కారణమని పాక్ మాజీ క్రికెటర్ జహీర్ అబ్బాస్ తెలిపాడు. ఇండియానే ఆటలోకి రాజకీయాలను తీసుకొచ్చిందని ఆరోపించాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.అయితే ఈ నిర్ణయంపై పాకిస్థాన్ యూటర్న్ తీసుకుంటుందని అంతా భావించారు. కానీ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌తో ఎట్టిపరిస్థితుల్లో ఆడబోమని మరోసారి స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌కు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించాడు. భద్రతా కారణాలతో భారత్‌లో పర్యటించేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. దాంతో ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌కు ఐసీసీ అవకాశం కల్పించిన విషయం విదితమే.ఈ నిర్ణయాన్ని తప్పుబట్టిన పీసీబీ.. బంగ్లాదేశ్‌కు అండగా నిలిచింది. టీ20 ప్రపంచకప్ 2026 నుంచే తప్పుకుంటామని హెచ్చరించింది. చివరకు భారత్‌తో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేసింది. తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన జహీర్ అబ్బాస్.. ఇరు జట్ల తీరును తప్పుబట్టాడు. ఈ వివాదాన్ని మొదలు పెట్టింది టీమిండియానే అని తెలిపాడు. పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, మోహ్‌సిన్ నఖ్వీ చేతుల మీదుగా టైటిల్ అందుకోకపోవడంతోనే తమ ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డాడు.ఆటలో రాజకీయాలను భాగం చేయవద్దని, సోదరుల్లా మ్యాచ్ ఆడాలని రెండు దేశాలకు విజ్ఞప్తి చేశాడు. ప్రపంచంలోనే భారత్, పాక్ మ్యాచ్‌లకు ఉండే క్రేజ్ మరో మ్యాచ్‌కు ఉండదని, ఐసీసీకి కూడా ఈ మ్యాచ్ ద్వారానే ఆదాయం వస్తుందని సూచించాడు. 'షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఆసియా కప్ టైటిల్‌ను స్వీకరించకపోవడం వల్లే ఇదంతా జరుగుతోంది. నేను చెప్పేది ఏంటంటే ఇరు దేశాలు ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా ఉండండి. క్రికెట్ ఆడండి. ఈ క్రీడలో రాజకీయాలను చేర్చకండి. ఇది చాలా మంచి ఆట. మనం కలిసి ఆడాలి.మనం సోదరుల్లా పోటీపడాలి. ఎవరికీ హాని తలపెట్టకుండా.. ఎటువంటి గొడవలు లేకుండా నిరంతరం ఆడుతూనే ఉండాలి. ఏమీ లేకుండా అంటే.. ఒక పొరుగు దేశంతో ఆడుతున్నట్లే మనం ఆడాలి. ప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లకు ఉండే క్రేజ్ మరే మ్యాచ్‌కూ ఉండదు. ఈ రెండు దేశాల మధ్య జరిగే మ్యాచ్‌లతోనే ఐసీసీకి ఎక్కువ ఆదాయం వస్తుంది. క్రికెట్‌కు కూడా మేలు జరుగుతుంది.క్రీడలు, రాజకీయాలను వేరుగా చూడాలి. రాజకీయాలతో ఆటగాళ్లు, అభిమానులు నష్టపోకూడదు. మైదానంలో ఆటగాళ్లు ఎంత తీవ్రంగా పోటీ పడినా.. మైదానం బయట వారు పంచుకునే స్నేహం రెండు దేశాల ప్రజల మధ్య సయోధ్యకు దారి తీస్తుంది.'అని ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జహీర్ అబ్బాస్ చెప్పుకొచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ జరగకపోతే రూ.4500 కోట్ల నష్టం వాటిల్లనుంది. మరోవైపు పాకిస్థాన్‌పై ఐసీసీ ఆంక్షలు విధించనుంది.

## ఆ తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం: అఫ్గాన్ కెప్టెన్

పవర్ ప్లేలోనే భారత ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్ ఇచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేయడం తమ ఓటమిని శాసించిందని అఫ్గానిస్థాన్ అండర్ 19 కెప్టెన్ మహబూబ్ ఖాన్ అన్నాడు. బౌలర్లు కూడా సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేకపోయారని, దాంతోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని చెప్పాడు. అండర్ 19 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో బుధవారం జరిగిన రెండో సెమీఫైనల్లో అఫ్గానిస్థాన్ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.310 పరుగుల భారీ లక్ష్యాన్ని అఫ్గానిస్థాన్ కాపాడుకోలేకపోయింది. 22 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ సూర్యవంశీ, 20 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆరోన్ జార్జ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌లను అఫ్గాన్ ఫీల్డర్లు వదిలేసారు. దాంతో వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 68) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. ఆరోన్ జార్జ్(104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115)సెంచరీతో కదం తొక్కాడు. దాంతో అఫ్గాన్‌కు ఓటమి తప్పలేదు.







# వారణాసి నెక్స్ట్ స్టాప్ ఎక్కడో తెలుసా?



రాజమౌళి సినిమా అంటేనే లోకల్ నుంచి గ్లోబల్ వరకు ఒక రేంజ్ క్రేజ్ ఉంటుంది. ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేస్తున్న 'వారణాసి' మూవీ విషయంలో కూడా జక్కన్న అదే పంథా అనుసరిస్తున్నారు. సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి షూటింగ్ ఎక్కడ జరుగుతోంది? మహేష్ బాబు లుక్ ఎలా ఉండబోతోంది? అనే విషయాలపై సోషల్ మీడియాలో నిత్యం ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంది. ఇండియన్ స్క్రీన్ పై మునుపెన్నడూ చూడని విజువల్స్ చూపించడమే టార్గెట్ గా టీమ్ వర్క్ చేస్తోంది. సినిమాలో టైమ్ ట్రావెల్ ఉంటుందని ఇదివరకే క్లారిటీ ఇచ్చారు. రామాయణ కాలానికి వెళ్లేలా కూడా ఒక ఎపిసోడ్ హైలెట్ కానుంది. ఇక ?ఈ భారీ ఫాంటసీ అడ్వెంచర్ డ్రామా కోసం ఇప్పటికే హైదరాబాద్ లోని పలు కీలక ప్రాంతాల్లో షూటింగ్ కంప్లీట్ చేశారు. మహేష్ బాబు తన పాత్ర కోసం ఫిజికల్ గా చాలా మేకోవర్ అయ్యారు. ఫ్యాన్స్ ఈ సినిమా అప్డేట్స్ కోసం ఆసక్తిగా వెయిట్ చేస్తున్న తరుణంలో షూటింగ్ లొకేషన్ల గురించి ఒక ఇంట్రెస్టింగ్ మ్యాటర్ బయటకు వచ్చింది. కేవలం మన దేశంలోనే కాకుండా విదేశాల్లోని అత్యంత కఠినమైన వాతావరణంలో కూడా షూట్ చేయడానికి ప్లాన్ రెడీ అయ్యింది.?ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం.. వారణాసి సినిమాకు సంబంధించిన కోకాపేట షెడ్యూల్ దాదాపు పూర్తి కావచ్చింది. దీని తర్వాత అల్యూమినియం ఫ్యాక్టరీలో జరిగే చిన్న షెడ్యూల్ ని ఫినిష్ చేయగానే టీమ్ అంతా విదేశాలకు వెళ్లనుంది. తర్వాతి షెడ్యూల్స్ కోసం జార్జియా తో పాటు ఏకంగా అంటార్కిటికా వెళ్తున్నట్లు సమాచారం. అంటార్కిటికా మంచు కొండల్లో మహేష్ బాబుపై కొన్ని కీలకమైన సీన్లు షూట్ చేయాలని రాజమౌళి ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది.?ఒక ఇండియన్ సినిమాను అంటార్కిటికా వంటి ప్రదేశాల్లో షూట్ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. అక్కడి వాతావరణాన్ని తట్టుకుని షూటింగ్ చేయడం ఒక పెద్ద ఛాలెంజ్. కానీ రాజమౌళి విజన్ కి తగ్గట్టుగా అవుట్ పుట్ రావాలంటే అలాంటి లొకేషన్లు తప్పవని టీమ్ భావిస్తోంది. మహేష్ బాబు కూడా ఈ సాహసోపేతమైన షెడ్యూల్ కోసం తనను తాను సిద్ధం చేసుకుంటున్నారట. గ్లోబల్ ఆడియన్స్ ని ఆకట్టుకోవాలంటే ఇలాంటి లొకేషన్లు సినిమాకు పెద్ద ఎసెట్ అవుతాయి. ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఇప్పటికే హాలీవుడ్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. కేవలం మంచు కొండలు మాత్రమే కాకుండా ఆఫ్రికా అడవుల్లో కూడా కొన్ని సీన్లు ఉంటాయని టాక్. అంటే ప్రేక్షకులు థియేటర్లలో కూర్చుని ప్రపంచాన్ని చుట్టి వచ్చేలా జక్కన్న ప్లాన్ చేశారు. మహేష్ బాబు కెరీర్ లోనే ఇది ఒక బిగ్గెస్ట్ ఎక్స్ పీరియన్స్ కాబోతోంది. షూటింగ్ నాన్ స్టాప్ గా జరిపి అనుకున్న టైమ్ కి సినిమాను ఆడియన్స్ ముందుకు తీసుకురావాలని టీమ్ పట్టుదలగా ఉంది. ?వారణాసి షూటింగ్ స్పీడ్ చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు ఖాయమనిపిస్తోంది. ఇక 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కాబోతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్ ఇంకెన్ని వింతలు చూపిస్తుందో చూడాలి.




# 'యానిమల్' సీక్వెల్ లాంచింగ్ ఎప్పుడో తెలుసా?



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' ఎలాంటి సంచలనాలు సృష్టించిందో తెలిసిందే. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు 918 కోట్లు వసూలు చేసి ఆ ఏడాది అత్యుత్తమ చిత్రంగా రికార్డులు బ్రేక్ చేసింది. అయితే ఈ సినిమా రిలీజై ఇప్పటికే రెండేళ్లయింది. 2023 డిసెంబర్ లో ఈ చిత్రం విడుదలైంది. ఆ తర్వాత ఆరునెలలకు ఓటీటీలోకి కూడా వచ్చేసింది. అయినా ఇప్పటికీ ఈ సినిమా సీక్వెల్ ఎప్పుడు ప్రారంభం అవుతుందో స్పష్టత లేదు. దీనికి కారణం సందీప్ వంగా, రణబీర్ కపూర్ వేర్వేరు ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే. సందీప్ వంగా ప్రస్తుతం ప్రభాస్ కథానాయకుడిగా స్పిరిట్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్ డైహార్డ్ ఫ్యాన్స్ ని మెప్పించే కాప్ యాక్షన్ డ్రామాకు వంగా స్టైల్ ఎమోషన్స్, రగ్డ్ కాప్ యాటిట్యూడ్ ని జోడించి తెరపై మ్యాజిక్ చేయబోతున్నారని సమాచారం. మరోవైపు రణబీర్ కపూర్ రామాయణం ఫ్రాంఛైజీలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. రామాయణం 1, రామాయణం 2 చిత్రాలకు నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇంతకుముందు విడుదలైన టీజర్ కి అద్భుత స్పందన వచ్చింది. అయితే సందీప్ , రణబీర్ ఇద్దరూ అన్ని పనుల్ని పూర్తి చేసుకుని యానిమల్ పార్క్ (యానిమల్ 2) కోసం 2027లో ఒకరికొకరు అందుబాటులోకి వస్తారని తాజాగా తెలిసింది. చాలా కాలంగా అభిమానుల్లో యానిమల్ సీక్వెల్ యానిమల్ పార్క్ గురించి చాలా చర్చ సాగుతోంది. అంతకంతకు ఆలస్యం అవుతుండటంతో రణబీర్ ఫ్యాన్స్ లో కొంత అసహనం నెలకొంది. ఇంతలోనే ఇప్పుడు సందీప్ వంగా స్వయంగా సీక్వెల్ గురించిన అప్ డేట్ చెప్పారు. అతడి ప్రకారం.. యానిమల్ పార్క్ షూటింగ్ 2027 జూన్ లేదా జూలై నాటికి పట్టాలెక్కే అవకాశం ఉంది. మొదటి భాగం క్లైమాక్స్‌లో హింట్ ఇచ్చినట్లుగా, ఈ సీక్వెల్‌లో రణ్‌విజయ్ సింగ్ (రణబీర్ కపూర్).. అతడి పోలికలతోనే ఉండే విలన్ అజీజ్ మధ్య జరిగే హోరాహోరీ పోరాటం ప్రధాన ఆకర్షణ కానుందని చెప్పారు. అంతేకాదు విలన్ అజీజ్ పాత్ర చాలా క్రూరంగా ఉండబోతోందని, మొదటి భాగం కంటే యాక్షన్, ఎమోషన్స్ రెట్టింపు స్థాయిలో ఉంటాయని టాక్. ఒకరిపై ఒకరు టిట్ ఫర్ ట్యాట్ తరహాలో ఎత్తు పైఎత్తులతో సాగే ఈ సినిమా ఆద్యంతం ఎమోషన్స్ రక్తి కట్టిస్తాయని కూడా చెబుతున్నారు. ప్రభాస్ తో స్పిరిట్ చిత్రీకరణ పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో 'యానిమల్ పార్క్' స్క్రిప్ట్, ప్రీ-ప్రొడక్షన్ పనులపై సందీప్ వంగా దృష్టి సారించగలరు.

# 'ధురంధర్ 2' లో ఊహించని సర్‌ప్రైజ్‌లు!



'ధురంధర్'..దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పేరిది. అంతే కాకుండా దేశ ద్రోహుల గుండెల్లోనూ ఫిరంగులు పేలుస్తున్న పేరు కూడా ఇదే. సినిమాలో మాధవన్ 'హిందూస్థానియోంకే సబ్‌సే బడా దుష్మన్ హిందూస్థానిహీహే.. పాకిస్థాన్ తో దూస్రా నంబర్ పర్ ఆతాహే' ( భారతీయుల అతి పెద్ద శత్రువు భాయతీయుడే..పాకిస్థాన్ ఆ తరువాత నంబర్‌లో ఉంటుంది). ఈ డైలాగ్‌కు తగ్గట్టే ఇండియాలో ఉంటూ ఇండియాకు వెన్నుపోటు పొడుస్తున్న ఇంటి దొంగలపై ఎంతో సాహసోపేతంగా చేసిన సినిమా ఇది. అదే ఈ మూవీని దేశ వ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉండేలా చేస్తోంది. విమర్శలు, యాంటీ పాకిస్థాన్ నెరేటీవ్ అని అంతా విమర్శలు చేసినా వాస్తవ సంఘటనలు, ఇండియాపై ఇంటి దొంగలు చేసిన కుట్రలని అత్యంత ప్రభావవంతంగా కళ్లకు కట్టినట్టుగా 'ధురంధర్'లో చూపించాడు దర్శకుడు ఆదిత్య ధర్. ఫస్ట్ పార్ట్ సంచలనం సృష్టించడంతో అందరి దృష్టి ఇప్పుడు పార్ట్ 2పై పడింది. పార్ట్ 2ని 'ధురంధర్ 2: ది రివేంజ్' పేరుతో అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ డేట్‌ని కూడా ప్రకటించిన టీమ్ మార్చి 19న సినిమాని రిలీజ్ చేస్తున్నామని తెలిపింది. అదే జోష్‌తో సినిమా టీజర్‌ని రీసెంట్‌గా విడుదల చేయడంతో మళ్లీ సినిమాలో సర్వత్రా చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో దర్శకుడు ఆదిత్యధర్ వైఫ్, నటి యామీ గౌతమ్ చేసిన వ్యాఖ్యలు 'ధురంధర్ 2'పై అంచనాలని తారా స్థాయికి చేరుస్తున్నాయి. యామీ గౌతమ్ తాజాగా ఓ ఎఫ్ ఎమ్ రేడియో ఛానల్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా భర్త ఆదిత్య ధర్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. అంతే కాకుండా సీక్వెల్ ఈ సారి మామూలుగా ఉండదని హింట్ ఇచ్చేసింది. 'నాకైతే తనే ధురంధర్. ఈ మూవీని చాలా దగ్గరి నుంచి చూశాను. సీక్వెల్ విషయంలో మీకో హింట్ ఇస్తాను. వైఫ్‌గా చాలా గర్వంగా ఉంది. ఒక ఆర్టిస్ట్‌గా, క్రియేటివ్ పర్సన్‌గా ఇండస్ట్రీలో వర్క్ చేస్తున్న వ్యక్తిగా ఇంతకు మించి ఆడియన్స్ ఎలాంటి సినిమా ఇవ్వగలం. ప్రేక్షకులు గర్వంగా థియేటర్లకు రావాలనుకునే సినిమా 'ధురంధర్'. ఇది 2025కిచ్చిన గిఫ్ట్ కాదు..2026కి ఇచ్చిన వెల్కమ్ గిఫ్ట్' అన్నారు. అంతే కాకుండా 'ధురంధర్ 2' ఫస్ట్ పార్ట్‌కు మించి అత్యంత శక్తివంతంగా ఉండబోతోంది' అంటూ అసలు బాంబ్ పేల్చేసింది. అమె మాట్లాడిన మాటలని బట్టి రీసెంట్‌గా రిలీజ్ అయిన టీజర్‌ని ఎనలైజ్ చేస్తే పార్ట్ 2 నిజంగా ఇండియన్ పాలిటిక్స్‌లో ఓ బ్లోవుట్‌లా మారబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. సినిమాలో చాలా వరకు హిడెన్ సీక్రెట్స్‌ని బయటికి తీసుకురాబోతున్నారట. అంతే కాకుండా ఊహించని సర్‌ప్రైజ్‌లు ఎన్నో ఉంటాయని, ఆశ్చర్యకరమైన అతిథి పాత్రల్లో చాలా వరకు కీలక స్టార్స్ కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. యాక్షన్, వయొలెన్స్ అన్ లిమిటెడ్ గా ఉంటుందట. అంతే కాకుండా దీన్ని అత్యంత భారీ సినిమాటిక్ యూనివర్స్‌గా దర్శకుడు ఆదిత్యధర్ రూపొందించినట్టుగా తెలుస్తోంది. అంతే కాకుండా మునుపెన్నడూ చూడని చీకటి సామ్రాజ్యాలని ఈ సినిమాతో బహిర్గతం చేయబోతున్నాడని చెబుతున్నారు. ఇండియన్ సినీ చరిత్రలోనే ఇదొక అత్యంత ప్రమాదకర సినిమాగా పరిణమించనుందని అర్థమవుతోంది. అన్నీ అనుకున్నట్టుగా సినిమాలో ఉంటే మాత్రం 'ధురంధర్ 2' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచి సరికొత్త చరిత్ర లిఖించడం ఖాయం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**